జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 19 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 164 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగాము : వజ్ర యోగాము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

**కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన**

న్యూఢిల్లీ,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి

మిగతా1 2లో..

## చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

- జీఎస్టీతో కుదేలయిన చేనేత రంగం
- ప్రధాని మోడీకి మంత్రి తుమ్మల లేఖ

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. జివెస్టీ భారంతో చేనేత కుదేలయ్యిందన్నారు. చేనేతలను

మిగతా 2లో..

## మత ప్రాతిపదికన రిజర్వేషన్లు

# ఇవ్వడం లేదు

**బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు**

- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బీసీ రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి శంకుస్థాపన



హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. మైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన

మిగతా 2లో..

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

**గచ్చిబౌలి కార్యాలయానికి 18న సిఎం శంకుస్థాపన**

**అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యమన్న పొంగులేటి**

హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించడానికి స్టాంప్స్ రిజిస్ట్రేషన్ల శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలు చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్

మిగతా 2లో..

## ఓబుళాపురం మైనింగ్ కేసు

**మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో


మిగతా 2లో..



## భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న

# వాగులు, వంకలు

- నిండుకుండలా శ్రీరామ్‌సాగర్ జలాశయం
- మహారాష్ట్రలో జగిత్యాల వాసుల గల్లంతు
- ములుగు ఏజెన్సీలో నిండిన లక్నవరం చెరువు
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క హెచ్చరిక
- ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం
- సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం
- ఇళ్లలోకి నీరు చేరడంతో జనం యాతన
- భారీ వర్షాలు కురిసే ఛాన్స్.. రెడ్ అలర్ట్ జారీ
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): భారీ వర్షాలతకు తోడు ఎగవ నుంచి వస్తున్న వరదతో నిజామబాద్ జిల్లాలోని శ్రీరామ్‌సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో 8 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1,091 అడుగులు కాగా.. ప్రస్తుతం 1088 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 72.23 టీ-ఎంసీలుగా నమోదైంది. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉ ండాలని అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే మహారాష్ట్రలోని ఉద్గిర్ వద్ద జగిత్యాల జిల్లా వాసులు గల్లంతయ్యారు. వీరు మహారాష్ట్రకు వెళ్లి తిరిగివస్తుండగా.. కారు వరద నీటిలో కొట్టుకుపోయింది. ఈ ఘటనలో నలుగురు గల్లంతవగా.. ఓ బాలుడి ఆచూకీ లభ్యమైంది. మిగతా వారికోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. బాధితులను హసీనా, సమీనా, ఆఫ్రీన్‌గా గుర్తించారు. ములుగు జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఏజెన్సీ మండలాలు వెంకటాపురం, వాజేడు, మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, తాడ్వాయిలో ఎడతెరిపి లేకుండా

మిగతా 2లో..

## యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

**బిజెపికి 8మంది ఎంపీలున్నా లాభం లేదన్న మల్లు రవి**




న్యూఢిల్లీ,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయిం-టె-÷-మంట్ కోరినట్లు- వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీ-లో యూరియా విడుదల

మిగతా 2లో..

## సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

- తెలంగాణ ప్రభుత్వం జీవో 53 విడుదల..
- 14నుంచే పెంచిన టాక్స్ అమలు



హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం వాహనాలపై లైఫ్‌టాక్స్ పెంచింది. ఆగస్టు 14 నుంచి కొత్త రేట్లు-అమల్లోకి వచ్చాయి. రవాణా, రోడ్లుభవనాల శాఖ జారీ చేసిన జీఓ నెం.53 ద్వారా మోటార్ వాహనాల పన్ను చట్టం, 1963లోని షెడ్యూల్స్‌లో మార్పులు చేసింది. ఈ మేరకు రెండు, మూడు, నాలుగు చక్రాల నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు పెరిగిన లైఫ్‌టాక్స్

మిగతా 2లో..

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా

# హైదరాబాద్

**అవార్డుపొందిన సినీ ప్రముఖులకు సీఎం సన్మానం**



హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్‌ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతను అందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యంమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాద పూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా

మిగతా 2లో..

## జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి'కి 152 విన్నపాలు

హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): సోమవారం జీహెచ్‌ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి' కి మొత్తం 152 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 55 విన్నపాలు రాగా,జిహెచ్‌ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో కలిపి మొత్తం 97 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో

మిగతా 12లో..

## కోటిమందికి ఏఐఐ ఆధారిత

# పౌరసేవలు

- 2027 నాటికి సాకారమయ్యేలా కృషి
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల



హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'ఏఐ - లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ - ఛాంపియన్స్కాటలిస్ట్స్ ప్రోగ్రామ్' పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ- శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ ఇన్సిట్యూట్ లో మూడ్రోజుల పాటు- నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు

మిగతా 2లో..

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

- అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్
- ఐదుగురు.. చికిత్స పొందుతూ ఒకరు మృతి
- ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం
- 5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం
- ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు
- ఘటన దురదృష్ణకమన్న కేటీఆర్, కవిత



హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో

మిగతా 2లో..

## చిరంజీవితో ఫిలిం ఫెడరేషన్ సభ్యుల భేటీ

**సమ్మెపై చర్చించిన నేతలు**

హైదరాబాద్,ఆగస్ట్ 18(ప్రజాజ్యోతి): వేతనాలు పెంపుకోసం గత 15 రోజులుగా సమ్మెచేస్తున్న సినీ కార్మికులు చిరంజీవితో భేటీ అయ్యారు. నిర్మాతలు, ఫెడరేషన్ మధ్య చర్చలు సఫలం కావడం లేదు. ఈ అంశంపై సోమవారం ఫిలిం ఫెడరేషన్ సభ్యులు చిరంజీవితో భేటీ-అయ్యారు. తమ సమస్యలను చిరంజీవికి చెప్పుకున్నారు. దాదాపు రెండు గంటల పాటు-జరిగిన భేటీ-లో కార్మిక సంఘాల సమస్యలను విన్నారు చిరంజీవి. ఫెడరేషన్ కు ఏ సమస్యలు ఉ న్నా తన వద్దకు రావాలని చిరంజీవి చెప్పినట్లు-ఫెడరేషన్ సభ్యులు తెలిపారు. మళ్లీ మంగళవారం కూడా మరోసారి భేట

మిగతా 2లో..

## ఇదో చెత్త సర్కార్

**ప్రభుత్వంపై కేటీఆర్ ఆగ్రహం**

హైదరాబాద్,ఆగస్ట్18(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ-ఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## పార్లమెంట్‌లో ఎన్నికల సంస్కరణలపై చర్చించాలి !

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ వ్యవహారం రచ్చ కొనసాగుతోంది. నిజంగానే ఇందులో లోపాలు ఉంటే పరిశీలించి, పరిష్కరించాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల సంఘంపై ఉంది. అందుకు బీహార్ ఎన్నికల సంఘం వెంటనే కార్యాచరణకు దిగాల్సి ఉంది. ఎందుకంటే దేశంలో ఇన్నేళ్లయినా సమగ్ర ఓటు విధానం లేకుండా పోయింది. రాజకీయ నాయకులు ప్రమేయంతో మార్పులు, చేర్పులు చేయడం అలవాట య్యింది. వ్యవస్థీకృత లోపాలకు ఇన్నేళ్లు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ పార్టీది ప్రధాన బాధ్యత. అలాగే దానిని కొనసాగిస్తున్న బిజెపిది కూడా. ఈ రెండు పార్టీల పాలనలో కేంద్ర ఎన్నికల సంఘం సర్వస్వతంత్రంగా పని చేయకుండా దమ్మీ పాత్రను పోషించేలా తయారయ్యింది. అలాగే గత పదేళ్లుగా అధికారం చెలాయిస్తున్న మోడీ కూడా ఎన్నికల సంఘాన్ని పటిష్టం చేయకుండా, మరింతగా దిగజారేలా చేస్తూ వచ్చారు. నిజానికి ఓటరు కార్డును పక్కాగా, పకడ్బందీగా రూపొందించడం పెద్ద పనికాదు. ఆధార్, పాన్ కార్డు తరహాలో పక్కాగా ఓటరు కార్డును రూపొందించవచ్చు. కానీ ఎన్నికల సంఘం ఈ తరహా ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే ఎన్నికల సంఘం తీరుపై కారాలు మిరియాలు నూరుతున్న రాహుల్ ఎందుకు ఎన్నికల సంస్కరణల పై మాట్లాడడం లేదు. ఎందుకు నిజాయితీగా వ్యవహరించడం లేదు. ఎందుకు పార్లమెంటులో చర్చకు దిగడం లేదు. కేవలం బీహార్ విషయమే గాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై మాట్లాడడం ద్వారా, విపక్షనేతగా తన సత్తా చాటుకోవాలి. అలా కాకుండా బీహార్ జాబితాను ముందేసుకుని మాట్లాడితే, ఆ రాష్ట్ర ఎన్నికలు ముగిసాక సమస్య మళ్లీ మొదటికే వస్తుంది. ఎన్నికల జాబితాలో ఎప్పుడు పడితే అప్పుడు ఇష్టం వచ్చినట్లు మార్పులు చేయడం, ఒకే ఇంటినూ వందల సంఖ్యలో ఓట్లు ఉండడం, ఒకే ఇంట్లో ఉన్నవారికి వేర్వేరు పోలింగ్ బూతుల్లో ఓటు కల్పించడం చూస్తున్నాం. నిజానికి దొంగ ఓట్ల సమస్య కూడా ఉంది. దొంగ ఓట్లు వేస్తే ఉరిశిక్ష విధించాలి. పార్టీ మారిన ఎమ్మెల్యేలు అర్హత కోల్పోయేలా చేయాలి. తెలంగానలో పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేల విషయంలో సుప్రీం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా, ఈ విషయంలో రాహుల్ ఎందుకు మాట్లాడడం లేదో చెప్పాలి. అందుకే ఎన్నికల సంస్కరణలపై రాహుల్ ముందు మాట్లాడాలి. ప్రతిపక్షనేతగా బాధ్యత తీసుకోవాలి. మోడీ సర్కార్‌ను నిలదీయడం కాదు. దేశ భవిష్యత్ కోసం బాధ్యతగల ప్రతిపక్ష నేతగా మాట్లాడాలి. పటిష్టమైన ఎన్నికల విధానం అమలు కావాలంటే సంస్కరణలు రావాలి. ఇందులో ఉన్న లోటుపాట్లకు సంబంధించి అన్ని విషయాల్లో చర్చ జరగాలి. ఈ పార్లమెంట్ సమావేశాల్లో చర్చ జరిగేలా రాహుల్ బాధ్యత తీసుకోవాలి. ఈ పని ఇన్నేళ్లుగా ఎందుకు చేయడం లేదన్నది గమనించాలి. ఇకపోతే ఒక్క శేషన్ కాలంలోనే ఎన్నికల సంఘం గట్టిగా పనిచేసింది. బీహార్ జాబితా వ్యవహారపై సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం భారత ఎన్నికల సంఘం రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలని తెలిపింది. ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలని కూడా పేర్కొంది. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగు తోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు అనేకం ఉన్నాయి. ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. జననమరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సమర్థనీయమే. డబుల్ ఓట్లు ఉన్నా, పలు నియోజకవర్గాల్లో ఓటు ఉన్నా తొలగించాల్సిందే. అందుకు ప్రజలను కూడా బధ్యులు చేయాలి. అలాగే 18 సంవత్సరాల నిండిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం కూడా ముఖ్యమే. ఇకపోతే బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో ఎందుకు పూర్తి చేశారన్న అనుమానాలు ఉన్నాయి. ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించి నట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించు కున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. నిజంగానే ఇది నిజమైతే సుప్రీం ఆదేశాల మేరకు ఎన్నికల సంఘం వివరాలు ప్రకటించాలి. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఎన్నికల సంఘం నిర్ణయించడానికి గల ఆధారాలు ఇవ్వాలి. కానీ ప్రస్తుత సవరణ తరవాత తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటేసేందుకు లేకుండా పోయిందన్న భయంలో ఉన్నారు. నిజానికి ఇలాంటి చిన్నిచిన్న సమస్యలను కూడా పట్టించుకోకుండా ఎన్నికల సంఘం తన పనితీరును కొనసాగించడం సరికాదు. అందుకే ఎన్నికల సంఘం చట్టబద్ధమైన సంస్థగా వ్యవహరించడం లేదన్న విమర్శలు తరచూ వస్తున్నాయి. ఎవరికో ఒకరికి వత్తాసు పలికేందుకు ఎన్నికల సంఘం పనిచేయరాదు. జవాబుదారీ తనం ముఖ్యం. తాను రాజ్యాంగబద్ధమైన స్వతంత్ర సంస్థనని గుర్తించాల్సిందే. అలాగే తప్పులు జరిగినప్పుడు ఎన్నికలతో ప్రమేయమున్న ఓటర్లు, అభ్యర్థులు, రాజకీయ పార్టీలకు జవాబుదారీగా కూడా ఉండాలి. బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై రాజకీయ పార్టీలు ఆరోపణలు చేసి, పార్లమెంట్‌ను బహిష్క రించడం సరికాదు. కేవలం వాయిదా తీర్మానంలోనే చర్చించాలన్న మూర్ఖపు వాదనా సరికాదు. బీహార్‌తో పాటు మొత్తం ఎన్నికల సంస్కరణలపైనే పెద్ద చర్చ జరగాల్సి ఉంది. దీనికి రాహుల లేదా ఇండియా కూటమి నేతలు సిద్ధం కావాలి. పార్లమెంటులో చర్చించడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటి ద్వారా చర్చకు వెళ్లాలి. పార్లమెంట్ బహిష్కరణలు, ర్యాలీలు, విమర్శలు, ధర్నాలు,పాదయాత్రలు వంటివన్నీ పాతపద్ధతులు. ఇవన్నీ కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం ఉద్దేశించినవి మాత్రమే. పార్లమెంటులో చర్చ ద్వారా రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. మోడీ ప్రభుత్వంతప్పిదాలు ఉంటే నిలదీయండి. అలాగే గతంలో తమ పాలనకాలంలో జరిగిన తప్పులంటే క్షమాపణలు కోరండి.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు



మొదటిపేజీ తరువాయి..

పునరుద్ధాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు.

ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ- చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

మొదటిపేజీ తరువాయి..

రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లు సమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు.

# భారీ వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు

మొదటిపేజీ తరువాయి..

వాన దంచికొడుతోంది. కుండపోత వర్షంతో రోడ్లపై వరద పెద్ద ఎత్తున ప్రవహిస్తోంది. మంగపేటలో 19 సెంటీ-మీటర్ల వర్షపాతం నమోదైంది. పలు కాలనీలు, ఇళ్లలోకి వరద నీరు చేరింది. వెంకటాపురం శివాలయం వీధిలో రోడ్లు జలమయమయ్యాయి. మంగపేటలో పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క సూచించారు. ఎగువ నుంచి వస్తున్న వరదతో బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. అన్నదాతల ఆశలకు జీవం పోస్తూ.. లక్నవరం జలాశయం మత్తడి పోస్తుంది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలోని లక్నవరం జలాశయం పూర్తిస్థాయిలో అయిదు అంగుళాల మేర మత్తడి పోస్తుంది. జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి మించి వరద ప్రవాహం ఎగువ ప్రాంతం నుంచి వస్తుండడంతో జలాశయం మత్తడి పరవళ్లు తొక్కుతోంది. మొన్నటి వరకు చుట్టు-పక్కల ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండగా.. గోవిందరావుపేట మండలంలో ఆశించిన మేర వర్షపాతం నమోదు కాలేదు. సాగు నీటి అవసరాలు తీరుస్తున్న లక్నవరం జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టాన్ని దాటింది. దీంతో దీని కింద ఉన్న 13 వేల ఎకరాల ఆయకట్టుకు భరోసా ఏర్పడింది. కాకతీయుల కాలంలో రైతుల సాగు నీటి అవసరాలకు కోసం నిర్మించిన ఈ జలాశయం ఊహించని రీతిలో ఇప్పుడు పర్యాటకులకు స్వర్గధామంలా విలసిల్లుతోంది. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో సందర్శకులను మరో లోకంలో విహరింపజేస్తూ.. సంభ్రమాశ్చర్యాలకు లోను చేస్తుంది. మెదక్ జిల్లా తూప్రాన్ మండలం దాతర్ పల్లిలో కట్టు కాల్వ తెగిపోయింది. దీంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. మరోవైపు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వట్టూర్, కిష్టాపూర్, వెంకటాయపల్లి, గుండ్రెడ్డిపల్లి, హల్దీ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద జాతీయ రహదారిపై నీరు చేరడంతో పోలీసులు వాహనాలు దారి మళ్లించారు. ఎంపీడీవో, పోలీసు స్టేషన్లలకు వెళ్లే రహదారిపై ఉధృతంగా వరద ప్రవహిస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వర్షం నీరు చేరడంతో సిబ్బంది, స్థానికుల సహాయంతో బయటకు వచ్చారు. మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం సమీపంలో ఉన్న మంజీరా ఉధృతంగా ప్రవహిస్తోంది. భారీ వర్షాలు, వరద కారణంగా ఎగువ ఉన్న సింగూర్ జలాశయంలో నీటిమట్టం పెరిగింది. దీంతో అధికారులు ప్రాజెక్టు నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరు చేరడంతో మంజీరా నదిలో వరద ప్రవాహం పెరిగింది. ఈ క్రమంలో ఏడుపాయల ఆలయం వద్ద నదీ పాయ ఉధృతంగా ప్రవహిస్తోంది. అందుకు సంబంధించిన డ్రోన్ దృశ్యాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి రమణీయత కలిగిన పాండవలంక జలపాతం పర్యటకులను కనువిందు చేస్తోంది. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామ శివారులోని రామగిరి ఖిల్లా గుట్టలను ఆనుకొని పాండవలంక జలపాతం ఉంది. పాండవులు వనవాసం చేసిన సమయంలో ఇక్కడ కొన్ని రోజులు నివాసం ఉన్నట్లు- ఆనవాళ్లు ఉన్నాయి. పాండవులు జలకాలాడేందుకు ఈ జలపాతాన్ని ఏర్పాటు- చేసుకున్నట్లు- చరిత్ర చెబుతోంది. ఇలాంటి ఆధ్యాత్మిక చరిత్ర కలిగిన పాండవలంక జలపాతాన్ని సందర్శించేందుకు పర్యటకులు భారీగా వస్తున్నారు. కొండల్లోంచి జాలు వారుతున్న జలపాతం వద్ద చిన్నా పెద్దా అనే తేడా లేకుండా సందడి చేస్తున్నారు. భారీ వర్షాలతో నల్లగొండ జిల్లాలోని డిండి జలాశయం నిండుకుండలా పరవళ్లు తొక్కుతూ కనువిందు చేస్తున్నది. ఉమ్మడి మహబూబ్‌నగర్ నుంచి దుందుభి వాగు ద్వారా నల్గొండ జిల్లా డిండి జలాశయానికి వరద కొనసాగుతోంది. అదంతా స్పిల్‌వే, మత్తడి, ఎడమ కాల్వ ప్రధాన తూముల ద్వారా దిగువకు దూకుతోంది. సమీపంలోని వంతెనపై ప్రయాణించే వారంతా కాసేపు ఆగి.. జలసౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలో ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మేడ్చల్ నుంచి గౌడవెల్లి రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు. మూడు చింతలపల్లి మండలం ఉద్దెమర్రి వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో మూడు చింతలపల్లి ఉద్దెమర్రి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఎవరూ అటు- వైపు వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాటు- చేశారు. లక్ష్మాపూర్ అలుగు పారి ప్రవహిస్తోంది. అలియాబాద్ మున్సిపాలిటీ- పరిధిలోని రామాలయం వద్ద రహదారిపై నుంచి వాగు ప్రవహిస్తుండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

## చేనేతలపై జీఎస్టీని ఎత్తేయండి

మొదటిపేజీ తరువాయి..

ఆదుకునేందుకుప్రోత్సహించాల్సి ఉందన్నారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి.

## సీఈసీపై అభిసంశనకు కాంగ్రెస్ సమాయత్తం

మొదటిపేజీ తరువాయి..

సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు. సీఈసీని తొలగించాలంటే పార్లమెంట్ ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అయితే ప్రతిపక్షాలకు పార్లమెంట్‌లో అంతమంది సభ్యులు లేరు. ఇలాంటి చర్యను బిజెపి కూడా అంగీకరించదు. ఓట్ల చోరీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆందోళన కార్యక్రమం మొదలుపెట్టిన నేపథ్యంలో జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్‌సింగ్ సంధు, వివేక్‌జోషీతో కలిసి మీడియాతో మాట్లాడారు. రాహుల్ తదితరులు చేస్తున్న ఆరోపణలకు గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ తగిన ఆధారాలనైనా సమర్పించాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన వద్ద ఆధారాలు ఉంటే వారం రోజుల్లో ప్రమాణపత్రం రూపంలో సంతకంతో సమర్పించాలని అల్టిమేటం జారీ చేసారు. అలా చేయనిపక్షంలో ఆరోపణల్ని నిరాధారంగా పరిగణిస్తామని స్పష్టం చేశారు. ఈసీ భుజాలపై తుపాకీ పెట్టి ఓటర్లను లక్ష్యంగా చేసుకొని రాజకీయాలు చేసేవారి ఆటలు సాగవని తేల్చిచెప్పారు. ఈ నేపథ్యంలోనే అభిశంసన వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. ఓటు- చోరీ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టు-పట్టడంతో ఎంపీల నినాదాల మధ్యే లోక్‌సభ కొనసాగుతోంది. మరోవైపు, రాజ్యసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను ఓటు చోరీకి దొరికిన నూతన ఆయుధంగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఈమేరకు తన వాట్సప్ ఛానల్‌లో పోస్టు పెట్టారు. గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటేసిన వారిని ప్రస్తుత జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.

## అధునాతనంగా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు

మొదటిపేజీ తరువాయి..

సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సంస్కరణల వల్ల ప్రజలకు ఇప్పటికే పలు మెరుగైన సేవలు అందుతున్నాయని, భవిష్యత్తులో అత్యుత్తమ సేవలు అందించడానికి వీలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పరిపాలనకు ఇబ్బంది లేకుండా అవసరమైన చోట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల పునర్వ్యవస్థీకరించి ఇంటిగ్రేటెడ్ కార్యాలయాలను నిర్మించబోతున్నామని వెల్లడించారు. ఈ కార్యాలయాల వల్ల పనితీరు మెరుగుపడడమే కాకుండా పర్యవేక్షణ సులభమవుతుందని అవినీతిని కూడా తగ్గించవచ్చని, కార్యాలయాల మధ్య పనిభారం సమానంగా ఉండడంతో పాటు- దస్త్రాల ప్రాసెసింగ్ వేగవంతం అవుతుందన్నారు. మొదటి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 11 సమీకృత భవనాల పరిధిలోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. రంగారెడ్డి ఆర్వో ఆఫీస్, గండిపేట, షేర్‌లింగంపల్లి, రాజేంద్రనగర్ నాలుగు ఆఫీసులను గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంగా నిర్మిస్తున్నామన్నారు.

## యూరియా కోటా కోసం కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయిం-టె-÷-మంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

## చిరంజీవితో ఫిలిం ఫెడరేషన్ సభ్యుల భేటీ


మొదటిపేజీ తరువాయి..

కానున్నారు. దీనికి తోడు ఫెడరేషన్ సభ్యులు జనరల్ మీటింగ్ ఏర్పాటు- చేసుకోనున్నట్లు- తెలిపారు. ఆ తర్వాత ఫిలింఛాంబర్, ఫిలిం ఫెడరేషన్ సభ్యులను కలిపి చిరంజీవి మీటింగ్ ఏర్పాటు- చేయనున్నట్లు- తెలిపారు. 24 యూనియన్ల సర్వసభ్య సమావేశం ఏర్పాటు- చేస్తాం అంటే పెట్టుకోండని చిరు ఓకే చెప్పినట్లు- తెలిపారు. ఫెడరేషన్ నిర్ణయాలు, చర్చలు, డిమాండ్లు కార్మికుల అందరికీ తెలియాల్సిన అవసరం ఉన్నందున మీటింగ్ పెట్టు-కొమ్మని సూచించినట్లు- చెప్పారు. మరోవైపు ఛాంబర్ నుంచి కూడా పిలుపు వచ్చిందని అన్నారు. కోసం కొట్లాడుతున్నాం.. మాకు 30 శాతం వేతనాలు పెంచుతారని ఆశిస్తున్నాం.. కార్మికుల సమస్యలను నిర్మాతలు అర్థం చేసుకోవాలి.. అని అన్నారు ఫెడరేషన్ సభ్యులు. తమ సమస్యలను ప్రశాంతంగా విన్న చిరు.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారని అన్నారు. మరో రెండు రోజుల్లో చిరంజీవి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అన్నారు.

## భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు.



మరిన్న మంచి చిత్రాలురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

## సైలెంట్‌గా వాహన లైఫ్‌టాక్స్ పెంపు

మొదటిపేజీ తరువాయి..

వసూలు చేయనుంది. తాజా నిర్ణయం ప్రకారం, రూ.50 వేలు లోపు ధర కలిగిన రెండు చక్రాల వాహనాలపై ఇప్పుడు 9 శాతం పన్ను విధించనున్నారు. రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఉన్న బైకులపై 12 శాతం పన్ను యథాతథంగా కొనసాగుతుంది. ఒక లక్ష నుంచి రెండు లక్షల మధ్యలో ఉన్న వాహనాలపై 15 శాతం, రెండు లక్షలకు పైబడిన వాటిపై 18 శాతం లైఫ్‌టాక్స్ వసూలు చేస్తారు. ఉదాహరణకు రూ.1.10 లక్షల బైక్ కొంటే ఇంతకుముందు రూ.13,200 పన్ను ఉండగా, ఇప్పుడు అది రూ.16,500కి పెరిగింది. నాన్-ట్రాన్స్‌పోర్ట్ నాలుగు చక్రాల వాహనాలపై కూడా ప్రభుత్వం భారీగా పన్ను పెంచింది. ఐదు లక్షలలోపు ధర కలిగిన కార్లపై 13 శాతం, పది నుంచి ఇరవై లక్షల మధ్య కార్లపై 18 శాతం, ఇరవై నుంచి యాభై లక్షల మధ్య వాహనాలపై 20 శాతం, యాభై లక్షలకు పైబడిన లగ్జరీ కార్లపై 21 శాతం లైఫ్‌టాక్స్ అమల్లోకి తెచ్చారు. అదనంగా కంపెనీల పేరుతో కొనుగోలు చేసే వాహనాలు, రెండో వాహనాలపై మరింత ఎక్కువ పన్ను విధించనున్నారు.

## కోటిమందికి ఏఐఐ ఆధారిత పౌరసేవలు

మొదటిపేజీ తరువాయి..

అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. 'ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణ'ను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ-, ఏఐ యూనివర్సిటీ-, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటు-లోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ఎ÷-లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటు-న్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.

వీరికి మూడు నెలల పాటు- ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ- సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## ఓబుళాపురం మైనింగ్ కేసు

మొదటిపేజీ తరువాయి..

సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు- సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు- జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.

**PUBLIC NOTICE**

This to inform to the general public at large that, Podila Prem Kishore S/o Venkatesham R/o H.No.4-5-56, Railway Station Road, Chota Talab Locality, Adilabad is the owner of Plot No.1 Western Side, measuring 50'x50'=2500 Sq.Fts, adjacement to H.No. 4-3-59/10 Bhoktapur, (Dwarkanagar, Adilabad within the limits of Adilabad Municipality, That the Original link document No. 272/1983 is been lost.

If nay one has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If no objection is received within 15 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.

Dt: 18-08-2025

**Bipin Kumar Patel**
Advocate,
ADARSH BUilding,
N.H.No.7, Adilabad
**Cell: 9440005500**

ప్రజాజ్యోతి



## వర్ష ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– ఖానాపూర్ తాసిల్దార్ సుజాత**




**ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖానాపూర్ మండల ప్రజలు అప్రమత్తంగా సురక్షితంగా ఉండాలని తాసిల్దార్ సుజాత ఒక ప్రకటనలో కోరారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు మండలంలో నిండుకున్న చెరువులు కుంటల, కాలులతోపాటు గోదావరి పరివాహక ప్రాంతాలు బాదనకుర్తి, మేడంపెల్లి, తర్లపాడు సత్తనపల్లి, బీర్ నంది, రంగపేట ఎర్వచింతల్, రాజు రా, సింగపూర్, ఖానాపూర్ పట్టణ గోదావరి ప్రాం తమైన శ్రీరాంనగర్ ప్రాంతాల్లో జాలర్లు చేపలు పట్టుట కానీ పిల్లలు ప్రవాహాన్ని చూసేందుకు వెళ్లి ప్రమాదంలో పడరాదని హెచ్చరించారు మండలంలోని పలు గ్రామాల్లో కురుస్తున్న వర్షాలకు పురాతన శిథిలమైన ఇండ్లలో నివసించ రాదని కోరారు ఇప్పటికే గ్రామాల్లో తమతోపాటు సిబ్బంది తిరిగి ప్రజల బాగోగులు సమీక్షించామన్నారు. గ్రామాల్లో ఇల్లు కూలినట్టయితే సంబంధిత రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గిదావర్ల తొపాటు సిబ్బందికి తెలియపరచాలన్నారు వర్షాలు తగ్గేంతవరకు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని మెలగాలని ఏమైనా సమస్యలు ఉంటే కార్యాలయానికి తెలియజెప్పాలని ఎమ్మార్వో సుజాత కోరారు.

## జిల్లాలో భారీ వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి) :** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం లక్ష్మణచందా మండలం కనకాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తప్పని సరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇళ్ల చుట్టూ చెత్త, నిల్వ నీరు ఉండకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇప్పటికే గ్రామంలో జ్వరాల బారిన పడిన వారి వివరాలు, అందిస్తున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఫీవర్ సర్వే నిర్వహించి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులను గుర్తించి తగిన చికిత్స అందించాలని కలెక్టర్ వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, మండల ప్రత్యేక అధికారి అంబాజీ, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో రాధ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ సేవలు చిరస్మరణీయం

**– కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం పోరాడిన మహనీయుడని కలెక్టర్ పేర్కొన్నారు. కుల, వర్గ భేదాలు లేకుండా సమానత్వాన్ని నమ్మిన పాపన్న గౌడ్ బలహీన వర్గాల అభ్యున్నతికి, సామాజిక సమానత్వానికి విశేష కృషి చేశారని తెలిపారు. రైతుల హక్కుల కోసం పోరాడి, ప్రజల్లో ఆత్మగౌరవం, ధైర్యస్ఫూర్తి నింపారని, పాపన్న గౌడ్ పేరు నేటికీ సమానత్వం, పోరాటస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, సిపిఒ జీవరత్నం, డిటిఒ సరోజ, గౌడ సంఘం నాయకులు ముష్కం రామకృష్ణ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతోత్సవం

**– భరతమాత ముద్దుబిడ్డ తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు**



**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఆగస్టు 18 ప్రజాజ్యోతి :** తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండలం కిరిడి గ్రామంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తెలంగాణ రేణుక ఎల్లమ్మ గౌడ చైతన్య ఐక్య సేవా సంఘం కొమరం భీం జిల్లా మహిళా అధ్యక్షురాలు బైరగోని రమ్యశ్రీ గౌడ్ మాట్లాడుతూ భరతమాత తొలి తెలుగు బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు పాపన్నగౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు అందరూ కలిసికట్టుగా ముందుకు పోతూ మన ప్రాంతంలో బహుజన రాజ్యాధికార సాధనకు అందరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు కార్యక్రమంలో గౌడ కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించాలి

**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 18, (ప్రజాజ్యోతి) :** రైతులకు యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆయన హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పత్తి, సోయా, వరి, మొక్కజొన్న వంటి పంటలకు ఆగస్టు నెలలో యూరియా అవసరం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. జిల్లాల వారీగా ప్రతిరోజూ యూరియా పంపిణీపై రిపోర్ట్ అందజేయాలని, ఎరువుల పంపిణీలో ఎలాంటి లోపాలు చోటు చేసుకోకుండా విజిలెన్స్ మానిటరింగ్ కఠినంగా చేపట్టాలని మంత్రి ఆదేశించారు. యూరియా కొరత రాకుండా క్షేత్రస్థాయిలో అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో యూరియా కొరతలేదని, రైతులకు అవసరమైన ఎరువులు తగినంతగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డైవర్షన్ జరగకుండా బార్డర్ చెక్ పోస్టుల వద్ద పోలీస్, నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని చెప్పారు. రైతులకు ఎరువులు సులభంగా అందేలా షాపులను ఉదయం నుంచే తెరిచి ఉంచుతున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, సిపిఒ జీవరత్నం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎందెందు చూసిన అందందు.. వర్షపునీరే ఎవరినోట్లోయైన వానోస్తుంది..వరద ఉప్పొంగు తుంది

**వానోచ్చే.. వరదొచ్చే జనజీవన బతుకు భారమాయే..!**







**ఆసిఫాబాద్, ఆగస్టు 18 ప్రజాజ్యోతి :** ఎందెందు చూసిన అందందు.. వర్షపునీరే అన్నట్లుగా ప్రస్తుతం పరిస్థితులు నెలకొన్నాయి. ఎవరినొట్లోయైన వానోస్తుందనే మాటే వినపడుతోంది..వరద ఉప్పొంగు తుందని చెబుతున్నారు. రాకపోకలు నిలిచిపోయాయి అంటున్నారు. తెలంగాణ రాష్ట్రం అంతటా వరుణ దేవుడు ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంట్లోనుంచి బయటకు వెళ్ళనివ్వకుండా కుండపోత వర్షం దంచి పడుతూనే ఉండటంతో. పొలం పనులకు వెళ్లాల్సిన రైతులు ఇండ్లకే పరిమితం అయ్యారు. వాగులు పొంగి పొర్లడంలో కట్టలు తెగిపోవడంతో పంటలు మునిగిపోయాయని, రైతులు గుండెలు బాదుకుంటున్నారు. కన్నీటి పర్యంతం అవుతున్నారు.పలు గ్రామాల నివాస పూరి గుడిసెలు,పెంకుటిల్లు, రేకుల ఇండ్లు కూలిపోయాయి. దీంతో పేదల బతుకు గారందా కారంగా తయారవుతుంది. ప్రభుత్వం స్పందించి వర్షాలతో ఇండ్లు కూలిపోయిన పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఇండ్లు శిథిలావస్థకు చేరి నివాసానికి అంతరాయం ఏర్పడిందని, ప్రభుత్వం ఆదుకోవాలని సరండి గ్రామ నీరు పేదప్రజలు ఇతర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.జిల్లాలో వర్షాలు భారీగా విస్తారంగా కురుస్తున్నాయి. వనరుణ దేవుడు తెగ్గేదే లే.. అన్నట్లుగా ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.. సోమవారం ఉదయం నుంచి కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతో పాటుగా మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల జిల్లాలోని రోడ్లు దిగ్బంధం అయ్యాయి. జలమయమై గ్రామాల,పల్లె రోడ్లకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా వాగులు, వంకలు జలకలతో పొంగిపొర్లుతున్నాయి.నీటి వరదలు పరవళ్లు తొక్కుతున్నాయి. ప్రజలకు ఇబ్బందులు కలుగ జేస్తున్నాయి.వాంకిడి మండల కేంద్రంలో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షం పడింది. మండల కేంద్రంలోని పలు దుకాణాల సముదాయాలోకి భారీగా వరద నీరు చేరి..స్థానికులు, దుకాణాల వ్యాపారులు భయాందోళనకు గురయ్యారు. ఏమి చేయలేక ఆశ్చర్యంగా ఉండిపోయారు. వణరుడి ప్రతాపానికి జనజీవన బతుకు అగమైపోయింది. సరండి గ్రామంలోని బీసీ వాడ పాదయంతి వంతెన ఒర్రె ఉప్పొంగి పక్కనే ఉన్న పత్తి పట్టను దంచికెళ్లింది.పత్తి పంట వరద నీరుకి కొట్టుకుపోయింది.మరికొందరి రైతన్నల పత్తి పంటలు దెబ్బతిన్నాయని రైతులు వాపోతున్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురవడంతో అధికారులు అత్యవసర, అప్రమత్తత చర్యలు తీసుకుంటున్నారు. అత్యవసర పరిస్థితుల కోసం తగిన ఏర్పాట్లు చేశారు. కుండపోత వాన కురిసి పలు వాంకిడి, ఇతర మండలాల్లోని లోతట్టు పత్తి పంటలు నీట మునిగాయి. వాగులు,డ్రైనేజీల కాలువలు, కెనాల్ కాలువలు పొంగిపొర్లుతున్నాయి.

జనజీవనానికి తీవ్ర రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. వరుణ దేవుడు ప్రతాపాన్ని తగ్గించాలని రైతులు,ప్రజలు వేడుకుంటున్నారు. లేదంటే కడుపు కోతే మిగులుతుందని,రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎడతెరపి లేకుండా భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగి జనజీవనానికి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నాయి. సరండిలో భారీ వర్షానికి బీసీ వాడ పాదయంతి వంతెన ఒర్రె, ఎస్సి వాడ బ్రిడ్జి వంతెన పైనుంచి వరద నీరు పోవడంతో పలు అనుసంధానం ఉన్న గ్రామాల ప్రజలకు,వాహనదారులకు గంటలపాటు అంతరాయం ఏర్పడింది. గంటలపాటుగా వరదలు తగ్గే సరైన రహదారి మార్గాలు, వంతెనలు లేకపోవడంతో వర్షంలోనే ఎదురు చూసే పరిస్థితి నెలకొందని స్థానికులు ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వర్షాల ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది.సోమవారం ఉదయం నుంచే మండలాల్లో ఎడతెరిపి లేకుండా మోస్తరు వర్షం పడుతోంది. వర్షాలు విస్తారంగా ఉండటంతో జిల్లాలో ప్రమాద స్థాయిలో వరద పరిస్థితులు అలుముకున్నాయి.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు



**జన్నారం, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని పాపన్న గౌడ్ విగ్రహం వద్ద సోమవారం జన్నారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిసత్వానికి వ్యతిరేకంగా మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షులు మూల భాస్కర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర అధికార ప్రతినిధి బాలసాని శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు వొల్లాల నర్సా గౌడ్, పొనకల్ గౌడ సంఘం అధ్యక్షులు పోడేటి సతీష్ గౌడ్, ఇంధనపెల్లి గౌడ సంఘం అధ్యక్షులు మూల నారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముజఫర్ అలీ ఖాన్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు సిటీమల్ల భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మామిడిపల్లి లింగయ్య, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ దుమ్మల రమేష్, ప్రవీణ్, పొనకల్, జన్నారం గౌడ సంఘం నాయకులు తనుగుల చిన్న గౌడ్, రాజా గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్,మెరుగు రమేష్ గౌడ్, మెరుగు సత్య గౌడ్, బత్తిని నాగన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాయకులను ముందస్తు అదుపులోకి తీసుకోని పోలీస్ స్టేషన్‌కు తరలింపు




**బేజ్జూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** కాగజ్నగర్అటవీ కార్యాలయం ముట్టడికి ఎమ్మెల్యేహరిష్ బాబు పిలుపునివ్వడంతోసోమవారంఉదయం మండలంలోని నాయకులను ముందుస్తుగాఅదుపులోకి తీసుకోని పోలీసు స్టేషన్ కు ఎస్సై సర్తాజ్ పాషా తరలించారు.పోడు రైతులకు న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తామంటే అవకాశం ఇవ్వలేదనిబారతీయజనతాపార్టినాయకులు తేలిపారు. ఈ కార్యక్రమంలో బారతీయజనతా పార్టిమండల అధ్యక్షుడు జాడి తిరుపతి. పాల్వాయి శ్రావణ్.జాడి దిగంబర్. వశీఖాన్. బాలక్రిష్ణ. సంజివ్. బేన్కిశ్యామ్ సుందర్. లింగాల శంకరయ్య పాల్గోన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**దండేపల్లి, ఆగస్టు 18 ప్రజాజ్యోతి:** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం గోల్కొండ నవాబును ఎదిరించి పోరాడి గోల్కొండ కోట పై బడుగుల జెండా ఎగుర వేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మండల గౌడ సంఘం అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గౌడ సంఘం మండల అధ్యక్షుడు బండి రవి గౌడ్ పూల మాలలు వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల రవి గౌడ్, కోశాధికారి బోమ్మగోని రమేష్ గౌడ్,దండేపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్ళ కుమారస్వామి గౌడ్,నర్సాపూర్ మాజీ సర్పంచ్ గాజుల లక్ష్మి నారాయణ గౌడ్,నాయకులు పొన్నం చిన్నగౌడ్,బుర్ర పోషగౌడ్,పోడేటి శంకర్ గౌడ్,బిసగొని రామస్వామి గౌడ్,బుర్ర రవి గౌడ్,బైరవేని బాలయ్య గౌడ్ పాల్గొన్నారు.

## ఉత్తమ డీలర్‌ను సన్మానించిన హిందూ ఉత్సవ సమితి



**ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణం శ్రీరామ్ నగర్ లో గల ప్రభుత్వ పౌర సరాపరాల డీలర్ అల్లాడి వెంకటేశ్వర్లకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ చే ఉత్తమ డీలర్ అవార్డు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా పొందాడు ఈ మేరకు ఖానాపూర్ హిందూ ఉత్సవ సమితి సోమవారం ఘనంగా సన్మానించారు గత మూడు దశాబ్దాలుగా డీలర్ గా ఎలాంటి ఆరోపణలు అవరోధాలు లేకుండా ప్రభుత్వ చౌక ధరల దుకాణాన్ని సాఫీగా నడిపించి పట్టణంలో హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులుగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల లో పాలుపంచుకున్న వెంకటేశ్వర్లను అభినందించారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి అధ్యక్షులు బార్ అసోసియేషన్ అధ్యక్షులు మంత్రరాజం సురేష్ ఉత్సవ సమితి కార్యదర్శి శెట్టి శ్యామ్మోహన్రావు సభ్యులు బిసి రమేష్ చింతామణి శ్రీనివాస కృష్ణ తుమ్మనపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## వర్ష ప్రభావంపై గ్రామాల్లో అవగాహన సమావేశాలు

**– డప్పు సాటింపు**



**ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** అధిక వర్షాలతో పాటు శ్రీరాంసాగర్ కెనాల్ పరిసర గ్రామాలైన ఖానాపూర్ మండలంలోని బావాపూర్( కె) గోడలు పంపు గ్రామాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమాకాంత్ మండల రెవెన్యూ అధికారి సుజాత మండల పంచాయతీ అధికారి రత్నాకర్ రావు పోలీస్ ఏఎస్ఐ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ప్రజలకు అవగాహన కల్పించారు గ్రామాల్లో ప్రజలు కుంటలు చెరువులు కాలువలు గోదావరి పరివారక ప్రాంతాల్లో సంచరించరాదని డప్పు సాటించారు ఈ మేరకు పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజల యోగక్షేమలతో పాటు గ్రామాల్లో పారిశుద్ధం ఆరోగ్యాల పట్ల వివరాలను సేకరించారు అనుమతులు లేకుండా పరివాహ ప్రాంతాల్లో జాలర్లు చేపలు పట్టడం ప్రజలు తిరిగితే చర్యలు తీసుకుంటామని పోలీస్ ఎ.ఎస్.ఐ ప్రజలకు వివరించారు ఎలాంటి సమస్యలు ఉన్న మండల అభివృద్ధి అధికారి మండల రెవెన్యూ అధికారులకు తెలియజేసి సహాయక చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పోలీస్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వయి పాపన్న గౌడ్ సేవలు మరువలేనివి జయంతి వేడుకలు

**– జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్**



**ఖానాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** సర్వాయి పాపన్న గౌడ్ సేవలు మరువలేనివని జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ రాజేందర్ గౌడ్ అన్నారు. ఖానాపూర్ పట్టణ గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్ధార్ సర్వయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా ఖానాపూర్‌లోని విద్యానగర్‌లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నీకు సోమవారం ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు గౌడ నాయకులు పూలమాలలు వేసి సేవలను కొనియాడారు ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులు మాట్లాడుతూ, మొగలుల దౌర్జన్యాలకు తలవంచని మహా యోధుడు పాపన్న గౌడ్ తెలంగాణలో గోల్కొండ కోటను అధీనంలోకి తీసుకుని ప్రజల రక్షణ కోసం తొలి రాజుగా నిలిచారని తెలిపారు. మూడు దశాబ్దాల పాటు పరిపాలన సాగించి ప్రజలకు ఆశ్రయం ఇచ్చిన మహనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఓల్లాల చిన్న నర్సా గౌడ్, దుర్గం వెంక గౌడ్, బుర్ర రాజారాం, కోటగిరి నర్సా గౌడ్, సిర్ర గణేష్, బండిపెల్లి రమణ, కైరం సురేష్, బుర్ర రమేష్, మర్రిపల్లి శేఖర్, రాజేశ్వర్, గడ్డం సుధాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండుకుండల సదర్ మాట్ సందర్శించిన ప్రత్యేక అధికారి జీవరత్నం



**ఖానాపూర్ ఆగస్టు 18(ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ కడెం మండలాల రైతాంగ జీవనాధారమైన సదర్ మాట్ కెనాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నిండుకుండలా మారింది అయితే శ్రీరామ్ సాగర్ పోచపాడు నీటిని గోదారిలో వదిలేందుకు సిద్ధంగా ఉన్న దృశ్య గోదారి కిందిస్థాయి సదర్ మాట్ కెనాల్కు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మండల ప్రత్యేక అధికారి జిల్లా సిపిఓ జీవరత్నం తో పాటు మండల తహసిల్దార్ సుజాత మండల అభివృద్ధి అధికారి రమాకాంత్ ఎంపీ ఓ చిక్యాల రత్నాకర్ సందర్శించారు సోమవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన టీం మేడంపల్లి ప్రాంతంలో గల సదర్ మట్ ను కూడా ప్రత్యేకంగా సందర్శించి ఇక్కడ పరిస్థితులను సమీక్షించారు ఇదివరలో కురిసిన వర్షాలకు నిండని సధర్మాట్ ఈ మూడు రోజుల వర్షానికి నిండిపోవడం పట్ల రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తుంది త్వరలో పంటలకు నీరు వదిలేందుకు సిద్ధంగా సదర్మార్ట్ కెనాల్ నిండడంతో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించామని జీవరత్నం అన్నారు. కెనాల్ పొడుగునా ఎలాంటి గండ్లు పడకుండా జాగ్రత్తవహించాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులను మండల ప్రత్యేక అధికార బృందం కోరుతోంది అధిక వర్షాల వల్ల మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఈ మేరకు పోలీస్ సహకారంతో పలుగ్రామాలు తిరుగమన్నారు ఎప్పటికప్పుడు ప్రజలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.



డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి

# అన్ని హంగులతో సిద్ధం చేయాలి

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్





**గద్వాల ఆగస్టు 18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జిల్లాలో రెండు పడక గదుల(డబుల్ బెడ్ రూమ్)ఇళ్ళను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించేందుకు అన్ని హంగులతో మిగిలి ఉన్న పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో డబుల్ బెడ్ రూమ్ పెండింగ్ పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సెప్టెంబర్ మాసం మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాలను ప్రారంభోత్సవం చేసే విధంగా మిగిలి ఉన్న అన్ని పనులను వారం రోజులలో పూర్తి చేయాలన్నారు. పట్టణంలోని దాదర్ పల్లి వద్ద నిర్మించిన 715 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేందుకు మిగిలి ఉన్న అన్ని పనులను పూర్తి చేయాలని,విద్యుత్తు, కుళాయిలకు నీటి కనెక్షన్లు,పెయింటింగ్ పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియ పునఃపరిశీలించుకుని లబ్ధిదారుల మంజూరు ఉత్తర్వులను సిద్ధం చేయాలన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ సముదాయాల వద్ద రోడ్లు,డ్రైనేజీలు,పారిశుద్ధం పనులను చేపట్టి సెప్టెంబర్ మొదటి వారంలో ప్రారంభోత్సవానికి అన్ని హంగులతో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగరావు,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు,డి.ఈ.కాశీనాథ్,ఈ.ఈ పి.ఆర్ దామోదర్,విద్యుత్ శాఖ డి ఈ తిరుపతిరావు,మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



**గద్వాల ఆగస్టు18(ప్రజా జ్యోతి ప్రతినిధి):** బడుగు బలహీనుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.సోమవారం ఐడిఓసిలో ఆవరణంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ తో కలిసి ఆయన చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సాహస వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న మొగలులను, గోల్కొండ నవాబులను ఎదిరించి తెలంగాణ కీర్తి పతాకాన్ని ఎగరవేసిన గొప్పవీరుడని అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ కేవలం ఒక వీరయోధుడే కాకుండా,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు పోరాడిన సమాజ సంస్కర్త అని అన్నారు.సర్వాయి పాపన్న జయంతిని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పేదల కోసం ఆయన చేసిన త్యాగం,అన్యాయ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు.గద్వాల్ శాసన సభ్యులు మాట్లాడుతూ,మొగల్ సామ్రాజ్యం మరియు నిజాం దోపిడీ పాలనకు వ్యతిరేకంగా అచంచల ధైర్యసాహసాలతో పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికోసం తన జీవితాన్ని అర్పించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు.సమానత్వం,ఆత్మగౌరవం, న్యాయం కోసం ఆయన శాశ్వత ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.ఆయన జయంతి సందర్భంగా ఆయన త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడం ప్రతి తరానికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ నారాయణ, నర్సింగ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి నిశిత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం.. మహాదానం..



**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన నర్వ శ్రీనివాసరెడ్డి అరుణమ్మ దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానము మహాదానం లాంటిదని దానిని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని అర్చకులు కోరారు. ఈ కార్యక్రమంలో అర్చకులు నాగరాజు నాగభూషణం దేవస్థానం కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, నరేష్, మల్లయ్య ఆలయ సిబ్బంది వారు భక్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 40 ఫిర్యాదులు





**గద్వాల ఆగస్టు(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన నేషనల్ స్కూల్ ప్రహరీ గోడ



**నాగర్ కర్నూల్ (టౌన్) : 18 ఆగస్ట్ ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 24 వార్డులోని నేషనల్ హై స్కూల్ ప్రహరి గోడ ఆదివారం రాత్రి కురిసిన భారీవర్షానికి కొంతభాగం కూలిపోయింది. మిగతా భాగం కూడా బలహీనంగా ఉండడం తో అది కూడా పూర్తిగా కూలే అవకాశముంన్నందున ప్రమాదం తలెత్తకముందే సూచి బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాన్ని అరికట్టాలని ప్రజలు పట్టణ కోరుతున్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషిచేయాలి

– అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్ అన్నారు. సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని సోమవారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బి.సి.సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ యాదయ్య, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ పి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్య అతితులుగా హాజరై సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ మొఘల్ రాజులను ఎదుర్కొని, అప్పుడు ఉన్న పరిస్థితులను ఎదుర్కొని బహుజనులకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి న్యాయం చేశారన్నారు. అందుకే ప్రభుత్వం ప్రతి సంవత్సరం సర్వాయి పాపన్న గౌడ్ జయంతినీ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు బహుజనులకు చేరడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ ను ఇండియన్ రాబిన్ హుడ్ గా అభివర్ణించారు. ధనవంతులను దోచి పేద అణగారిన వర్గాలకు పంచిపెట్టారని గుర్తుచేసారు. వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ట్యాంక్ బండ్ పై నేడు సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసుకున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ జిల్లాలో శిథిలావస్తలో ఉన్న సర్వాయి పాపన్న కోటను అభివృద్ధి చేసేందుకు రూ. 4.7 కోట్లు కేటాయించినందుకు ప్రభుత్వానికి ధన్యావాదాలు తెలిపారు. అదేవిధంగా జనగామ జిల్లా పేరును సర్వాయి పాపన్న పేరుగా మార్చారాలని ప్రభుత్వాన్ని కోరారు. వనపర్తి పట్టణంలో బి.సి వసతి గృహం అద్దె భవనాల్లో కొనసాగుతుందని, ప్రభుత్వం ద్వారా 1.5 ఎకరాల స్థలం కేటాయిస్తే మంచి వసతి గృహం నిర్మాణం చేసుకుంటామని జిల్లా కలెక్టర్ ను కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. వనపర్తి గద్దర్ రాజారాం సర్వాయి పాపన్న గౌడ్ పై పాడిన పాట అందరిని ఆకర్షించింది. ఆర్డీఓ సుబ్రమణ్యం, బి.సి.సంక్షేమ శాఖ అధికారి పాండు, జిల్లా అధికారులు, సంఘ నాయకులు సైతం సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులలో స్పాట్ అడ్మిషన్లు

- టాటా కన్సల్టెన్సీ ద్వారా ఖచ్చితమైన ప్లేస్మెంట్
- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్





**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ఐ.టి. ఐ కళాశాలలో ప్రస్తుతం బాగా డిమండ్ ఉన్న వృత్తి విద్యా కోర్సుల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు స్పాట్ అడ్మిషన్లు చేసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్లో ఎ.టి.సి గోడ పత్రికను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఐ.టి.ఐ ప్రిన్సిపాల్ రమేశ్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ) నెలకొల్పి వాటిలో ప్రస్తుతం బాగా డిమాండు ఉన్న కోర్సులను ప్రవేశపెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలోని ఐ.టి.ఐ కళాశాలలో ఈ ఆధునిక వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు గాను ఆగస్టు 28 వరకు అవకాశం కలదు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని అన్ని ధ్రువపత్రాలతో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట ప్రాంతంలో ఐ.టి.ఐ కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ చేయకున్నా నేరుగా కళాశాలకు వెళ్ళి దరఖాస్తు చేసుకొని సీటు పొందవచ్చు అన్నారు. నైపుణ్యవంతమైన వృత్తి విద్యతో పాటు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి (6) కోర్సులను ప్రవేశ పెట్టిందన్నారు. వనపర్తి జిల్లాలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్ ఆటోమేషన్ (34 సీట్లు), బేసిక్ డిజైనర్, వర్చువల్ వెరిఫైయర్ మెకానికల్ (5 సీట్లు) ఇంజనీరింగ్ డిజైన్ (10 సీట్లు) అడ్వాన్డ సిఎన్ సి మిషన్ టెక్నీషియన్ (1 సీట్లు) ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చురింగ్ టెక్నీషియన్(8 సీట్లు) ఉన్నాయని తెలిపారు. వీటితో పాటు ఐ.టి.ఐ కి సంబంధించి డ్రాఫ్ట్ మెన్ సివిల్ 9 ఖాళీలు, కంప్యూటర్ ఆపరేటర్ 29 సీట్లు ఖాళీ ఉన్నట్టు తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ లో బాగా డిమాండ్ ఉన్న కోర్సులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు లేదా ఇంటర్మీడియర్, బి.టెక్ చేసిన విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకొని సీట్లు పొందవచ్చు అన్నారు. కోర్సు పూర్తి అయిన తర్వాత టాటా కన్సల్టెన్సీ వారు ప్రాంగణ నియామకాలు చేసుకుంటారని అందువల్ల వనపర్తి జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐ.టి. ఐ కళాశాల ప్రిన్సిపల్ కె. రమేష్ బాబు తో పాటు జిల్లా లేబర్ ఆఫీసర్ బి. వేణుగోపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి జానీ పాషా, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషిచేయాలి

– కోప్పునూరు ఎస్సీ బాలుర హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి మండల. ప్రతినిధి,ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** బహుజనుల హక్కులకై పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాల సాధనకు కృషి చేయాలని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, అన్నారు. చిన్నంబావి : మండల పరిధిలో గల కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో సోమవారం ఉదయం ప్రేయర్ లో విద్యార్థులకు అవగాహన కలిగించేందుకు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ వర్ధంతి,సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా వారు చేసిన త్యాగాలను స్మరించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – సుభాష్ చంద్ర బోస్ 1897,జనవరి 23 రోజు ఒరిస్సా లోని కటక్ లో జన్మించారు.సాయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను మన దేశం నుంచి తరిమికొట్టగలమని విశ్వశించి చివరివరకు అదేబాటలో నడిచిన సమరయోధుడు.ఈ విషయంలో గాంధీజీతోనే విబేదించిన దీశాలి.ఆయన సిద్ధాంతాలు నమ్మి వచ్చిన కొందరు ఉత్సాహవంతులైన వారితో కలిసి,భారత జాతీయ సైన్యం,ఫార్వర్డ్ బ్లాక్ స్థాపించి,దాస్య శృ%శీ%ఖలాల్లో మగ్గుతున్న భారతీయులకు అభయహస్తం అందించి వారిలో నూతనోత్తేజం నింపారు.బ్రిటిష్ వారికి సింహస్వప్నమై స్వాతంత్ర పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు.స్వాతంత్రం ఒకరిస్తే వచ్చేది కాదు.పోరాడి సాధించుకునేది.అందుకే,యువతరం ముందడుగు వేస్తేనే నవశకం మొదలవుతుంది అన్నారు.1945 ఆగష్టు లో రైవాన్లో జరిగిన విమాన ప్రమాదంలో మరణించారని కొందరు,ఆ ప్రమాదం నుంచి బయటపడి అజ్ఞాతం లోకి వెళ్ళారని మరికొందరు అంటారు.అన్యాయం,అక్రమంలో రాజీపడటమే అన్నిటిని మించిన నేరం అని నమ్మిన ఆ త్యాగమూర్తికి ఆయన వర్ధంతి సందర్భంగా మనందరం నివాళి అర్పిద్దాం అన్నారు.అనంతరం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ – పాపన్న గౌడ్ ప్రస్తుత జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ అనే గ్రామంలో 1650 సంవత్సరం ఆగష్టు 18 న జన్మించారు.మొదట వృత్తిపరంగా కల్లు గీసే పాపన్న క్రమంగా 17వ శతాబ్దంలో తెలంగాణ విప్లవ వీరుడై,బడుగు, బలహీన వర్గాలను ఏకంచేసి,గోల్కొండ కోట జయించి రాజ్యాధికారాన్ని బలహీనలకే కట్టబెట్టారు. మొగల్స్ మరియు ఆనాటి బూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పోరాడాడు. అతడిని కొందరు బందిపోటుగా,దారి దోపిడి దారునిగా చిత్రీకరిస్తే, మరికొందరు పెద్దలను దోచి,పేదలకు పంచితే తప్పేమిటని అంటారు.పాపన్న 1710 సంవత్సరంలో మరణించారు.ఆయన చేసిన త్యాగాలను గుర్తెరిగి మన తెలంగాణ ప్రభుత్వం ఈరోజు పాపన్న జన్మదినాన్నీ అధికారికంగా నిర్వహించడమే కాకుండా,ఆయన విగ్రహాన్ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. ఈరోజు ఒకరు దేశ స్వాతంత్రం కొరకు పోరాడితే,మరొకరు తెలంగాణ బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాటం చేశారు.వారు దేశానికి,రాష్ట్రానికి త్యాగాలను మనం ఎప్పటికి మరవరాదన్నారు.సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు విద్యార్థులు,వర్కర్స్ నరేష్,గోవిందు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

– పెండింగ్ లేకుండా చూసుకోవాలి

– జిల్లా అధికారులను ఆదేశించిన అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి):** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యంతో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, ప్రతి సోమవారం జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి మొత్తం 22 ఫిర్యాదులు వచ్చాయన్నారు. ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, టి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీలో ఇవేం రోడ్లు





**దేవరకద్ర ఆగస్టు 18 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఇవేమీ రోడ్లు బాబోయ్ అంటూ ప్రజలు అంటున్నారు. పాత గ్రామపంచాయతీ నుంచి డోకురు వైపు వెళ్లే రహదారులు వర్షానికి పూర్తిగా రహదారులు దెబ్బతిన్నాయి. వర్షపు నీటితో రహదారులుఇలా ఉండడంతో ప్రజలు వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు శ్రద్ధ తీసుకొని ఈ రహదారులను మరమ్మతులు చేయాలని ప్రజలు వాహన దారులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు



**నల్లబెల్లి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి మండల నాయకుల ఆధ్వర్యంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని దొంతి మాధవరెడ్డి నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గ%ళి% మరింత అభివృద్ధి చెందాలని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బౌసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేముల సంపత్ రెడ్డి, అజ్మీర తిరుపతి, వెంగల్ దాస్ రమేష్, శ్రీపతి సుమన్, జంగిల్ మోహన్, మండల్ నాయకులు ద్యాగల కృష్ణ, తేజావత్ సమ్మయ్య, యాకయ్య. భూక్య భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

## బహుజన బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న ఘనంగా 375వ జయంతి వేడుకలు



**రఘునాథపల్లి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి) :** రఘునాథపల్లి మండల కేంద్రంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా వారికీ ఘన నివాళులు అర్పించిన నాయకులు తెలంగాణ గౌడ సంఘం మండల యువజన అధ్యక్షులు కోళ్ల రాజు గౌడ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం లో మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ మరియు ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షులు కోయడ మలేష్ మాట్లాడుతూ. 17వ దశకంలోనే బహుజన రాజ్యాన్ని స్థాపించిన వీరుడు మన బీసీ గౌడ బిడ్డ నాడు పాపన్న గౌడ్ పోరాటం చేస్తున్న క్రమంలో తన దగ్గర ధన బలం లేదు,అధికార బలం లేదు,వారసత్వ నాయకత్వం అంతకన్నా లేదు. ఉన్నదల్లా ఒక్కటే తెగించి కొట్లాడగలిగేంత గుండె ధైర్యం. ఆ తెగివతో,ఆ ధైర్యంతో తిరుగుబాటు చేసి ప్రజల్ని చైతన్య పరిచి సైన్యాన్ని తయారు చేసి తన రాజ్యాన్ని స్థాపించాడు. ఆ వీరుడు నాయకత్వ లక్షణాలను మనం పునికి తెచ్చుకొని,ఆయన గుండె ధైర్యాన్ని మన గుండె ధైర్యంగా మలుకుచోని బీసీ రాజ్యాధికారం కోసం పోరాడుదాం, పాపన్న లాగ మన రాజ్యాన్ని మనం సాధించుకుందాం, ఈ కార్యక్రమంలో, మల్కాపురం లక్ష్మయ్య మాజీ ఎంపీటీసీ, మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చెర్మన్ ముసిపట్ల విజయ్, బొక్క చంద్ర రెడ్డి టీడీపీ అధ్యక్షులు, బండి కుమార్,బీమాగోని చంద్రయ్య, కోళ్ల శ్రీను,గుడ కిరణ్, చెరుకు నర్సింలు,సందీప్ రెడ్డి, మల్కాపురం చంద్రమౌళి, ముప్పిడి శ్రీను, మల్కాపురం కొమ్ము మల్లయ్య, ఎడ్ల మల్లేష్, ఎడ్ల బాలరాజు, కావాట్టి రాజయ్య, బాల్నే రాజయ్య, మల్కాపురం శ్రీకాంత్, హోటల్ బాబు, ద్యావరా కొమరయ్య, రంగు శ్రీను,మార్కలా మహేందర్, ఎండీ. ఇబ్రహీం, మరికుకల రాములు, దుబ్బాక సాయి కుమార్(ఆటోరాజు) పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలు పరిష్కరించాలి

**- సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యల మీద సర్వేలు**
**- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య..**



**నర్సంపేట/ప్రజాజ్యోతి :** స్థానిక సమస్యలపై సర్వేలు చేసి సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య అన్నారు. నర్సంపేట పట్టణంలో సీపీఎం జిల్లా స్థాయి రూరల్ ప్రాంత వర్క్ షాప్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూవరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని మంచినీరు సరిగా రాక, రోడ్డు సరిగా లేక, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక వీధిలైట్ల సమస్యలతో కుక్కల బెడద, కోతుల సమస్యలతో ఇలాంటి అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎంతోమంది ఇల్లు లేక అనేక మంది ఇండ్ల స్థలాలు లేక రేషన్ కార్డు లేక వృద్ధాప్య వితంతు పెన్షన్లు రాక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు, ఇలాంటి సమస్యలన్నీ వెలికితీసి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి స్థానిక సమస్యలు పరిష్కారం కోసం పార్టీ శ్రేణులు కృషి చేస్తారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఆ హామీల అమలు కోసం కూడా జిల్లావ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తున్న తెలిపారు, ఈ పోరాటంలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య మండల నాయకులు అక్కపెల్లి సుధాకర్, పుచ్చకాయల నర్సింహ రెడ్డి, ఎస్కె అన్వర్, పెండ్యాల సారయ్య, కందికొండ రాజు, కొంగర నర్సింహ స్వామి, కలకోట అనిల్, ఎండీ ఫరీదా, వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి బిట్ర స్వప్న గణిపాక విలియం కెరీ, జన్ను రమేశ్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమలు అన్నిరంగాల్లో రాణించాలి

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి**
**- కురుమ సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కంచ రాములు**



**రఘునాథపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** కురుమ కుల స్తులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలని జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచ రాములు పిలుపునిచ్చారు. సోమవారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కురుమ సంఘంలో ఏర్పాటు చేసిన సమావేశం పేర్ని రవి అధ్యక్షతన జరగగా, కంచ రాములు పాల్గొని మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమ కులస్తులు పోటీ చేయాలని, వారి విజయానికి అందరం ఐక్యంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి కురుమ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో మిమ్మల్ని అన్ని రంగాల్లో ఆదుకుంటామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు బొల్లం అజయ్, గాదె మహేందర్ రెడ్డి, గోరిగా రవి, లోనే శ్రవణ్ కుమార్, పెర్నె రవి, గుండా వెంకటయ్య, మల యాకయ్య, అనిల్, మహేందర్, కురుమ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి కాదు అని కొనుగోలు చేసి ఇండ్లు నిర్మించుకున్నాం

**మీ ఇండ్లు తొలగిస్తారని కొందరు మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు**
**మీరే కాపాడాలి అని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన ఇండ్ల బాధితులు**



**పర్వతగిరి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని దౌలత్ నగర్ గ్రామంలో కోర్టే "గ్రామ కంఠం భూమి" కాని ప్రభుత్వ భూమి కాదు అని తీర్పు ఇచ్చిందని, కోర్టు తీర్పుతో "గ్రామ కంఠం భూమి" కొన్నందున కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఇండ్ల స్థలాలు కొనుగోలు చేసిన పలువురు సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. దౌలత్ నగర్ గ్రామంతో పాటు, ఇతర గ్రామాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, తదితర కులాలకు చెందిన ప్రజలు దౌలత్ నగర్ గ్రామ పరిదిలో గ్రామ కంఠం భూమి ప్రభుత్వ భూమి కాదని కోర్టు ఇచ్చిన తీర్పుతో గ్రామ కంఠం భూమిని గత 5సం:ల క్రితం ఇంటి నిర్మాణం కోసం కొందరు 200, కొందరు 400 గజాల చొప్పున కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ కూడా చేసుకున్నారు. అలాగే కొద్ది మంది ఇండ్లు కూడా కట్టుకొని నివసిస్తున్నారు. ఇదే సమయంలో బాధితుల కథనం ప్రకారం ఇటీవల దౌలత్ నగర్ గ్రామానికి చెందిన కొందరు మా ఇండ్ల స్థలాలు పోతాయని మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కొనుగోలు చేసిన గ్రామ కంఠం భూమి ప్రభుత్వ భూమి కాదని తెలిసే కొన్నామని సోమవారం జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందించామని తెలిపారు. గతంలో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చిదురాల ఉపేందర్ కొనుగోలు చేసుకొని చాలా సంవత్సరాలు వ్యవసాయం చేసుకొని వారు గత 5సం:ల క్రితం చిదురాల ఉపేందర్ కుమారులు 1.చిదురాల వేణుగోపాలు, 2.చిదురాల చంద్రశేఖర్ అమ్ముకోగ మండలం లోని కల్లెడ గ్రామానికి చెందిన సంపెల్లి వెంకటేశ్వర్ రావు కొనుగోలు చేసి, ఇండ్ల నిర్మాణం కోసం ప్లాట్లు చేసి అమ్మగా అన్నీ తెలిసిన మేము కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ కూడా చేసుకొని, కొందరము ఇండ్లు నిర్మించుకొని నివాసంలో ఉంటున్నామని, ఇలాంటి సమయంలో మా గ్రామానికి చెందిన కొందరు మా ఇంటి స్థలాలు పోతాయని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, గ్రామ కంఠం భూమి ప్రభుత్వ భూమి కాదని అన్ని ఆధారాలు సమర్పించామని, మా ఇండ్ల స్థలాల పై ఎలాంటి ఇబ్బంధులు లేకుండా చేయగలరని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు పత్యనాయక్, మాలోత్ మంగిత్యా నాయక్, మాలోతు శ్రీను, సభావాత్ సరిత, మాలోతు రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కోసం రైతుల ఆందోళన ధర్నా






**ఎల్కతుర్తి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హైవే రోడ్డుపైన రైతులు ధర్నా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువులు సకాలంలో అందించడం లేదని ఆవేదన చెందుతూ ధర్నా రాస్తారోకో చేశారు ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఎరువుల కోసం పాస్ బుక్కులు పట్టుకొని క్యూలైన్లో నిలబడే వాళ్లం అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనే ఉంది తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేసీఆర్ ఎరువుల కొరత లేకుండా రైతులకు రైతు బంధుగా నిలిచి అండగా ఉన్నారు రైతులు ఎరువుల కోసం రోడ్డు ఎక్కే పరిస్థితి లేకుండా చేశాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గరికి వస్తున్న పరిస్థితిలో మళ్లీ పాత కాలం మాకు గుర్తు చేశారు ఎరువులో రామచంద్రా అనీ రైతులు అల్లాడే పరిస్థితి తీసుకొచ్చారు రైతుల పైన అవగాహన లేని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఎరువుల కొరత ఏర్పడిందని అన్నారు ప్రభుత్వం రైతును రాజు చేస్తా అని సరిపడ ఎరువులు లేకుండా చేసిందని అన్నారు బస్తాల కోసం క్యూ లైన్లో నిలబడవలసిన పరిస్థితి ఏర్పడుతుంది నిలబడితే అరకోర ఒకటి రెండు ఇస్తే మరి ఎలా చల్లాలి సరిపోవడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు కెసిఆర్ హయాంలో ఒక సీజన్ కు సరిపడే సరఫరా ముందుగా నిలువ చేసుకునేవారు రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అందించేవారు అని అన్నారు ఓట్లేసి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఎరువుల బస్తాలు సరిపడ ఇవ్వడంలేదని ఆవేదన చెందారు ఇప్పటికైనా రైతుల పక్షపాతిగా నిలబడి ఎరువుల కొరత లేకుండా చూడాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## మైలారంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




**రాయపర్తి ,ఆగస్టు 18, ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో16వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై గౌరవం, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరయోధుడు, బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా సోమవారం వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించినరాయపర్తి మండల 'తెలంగాణ గౌడ సంఘము అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మరియు మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గౌడ సంఘము నాయకులు నారగోని సాంబయ్య, కోలా కొమురయ్య, బైరు యాకన్న, కోలా కుమారస్వామి, బైరు సుధాకర్ బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు చెడుపాక కుమార్, గబ్బేట యాకయ్య, చందు రామ్, పోగులకొండ వేణు, బాధ రవి, ఎనగందుల యాదగిరి, చందు లక్ష్మన్, ఐత జంపి, శివరాత్రి సమ్మయ్య, గొడుగు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మొదటిసారి జగ్గన్నపేటలో క్రెచ్ కేంద్రం ఏర్పాటు

**- క్రెచ్ కేంద్రంలో పిల్లల సంరక్షణ**
**- పల్నా పథకం ద్వారా జిల్లాలో 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు**
**- పంచాయతీ రాజ్,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** క్రెచ్ సెంటర్లు పిల్లలసంరక్షణ సేవలను అందించేందుకు, పగటి పూట తమ పిల్లలను చూసుకోలేని తల్లి దండ్రులు క్రెచ్ సెంటర్లను ఉపయోగించుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు మండలం జగన్నపేట గ్రామంలో మంత్రి సీతక్క,అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ లతో కలసి అంగన్వాడీ & డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రూ.15 లక్షల అంచనా నిధులతో అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..సరైన క్రెచ్ సెంటర్లు లేకపోవడంతో తరచుగా, మహిళలు బయటకెళ్లి పనిచేయ డానికి ఇబ్బందిగా మారిపోయింది అని,తమ పిల్లలకు సరైన పిల్లల సంరక్షణ,రక్షణ కల్పించడంలో పనిచేసే తల్లులు ఎదుర్కొంటున్న ఈ ఇబ్బం దులను పరిష్కరించడానికి, పల్నా పథకం ద్వారా డే-కేర్/క్రెష్ కేంద్రాలు ఉపయోగపడుతాయని తెలిపారు. 7 నెలల నుండి 3 ఏండ్ల వయస్సు గల పిల్లలకు సురక్షితమైన వాతావరణంలో నాణ్యమైన క్రెచ్ సౌకర్యాలు అందించ బడుతాయని పోషకాహారం, పిల్లల ఆరోగ్యం,పెరుగుదల పర్యవేక్షణ వంటి సేవలు డే-కేర్/క్రెచ్ సెంటర్లు అందిస్తాయని తెలిపారు. ములుగు జిల్లాలో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం వెంకటాపురం (4)ఐసిడిఎస్ ప్రోజెక్టుల పరిధిలో పల్నా పథకంద్వారా 25 డే-కేర్/క్రెచ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తల్లితండ్రులు ఈ కేంద్రాలను ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్త్రీ,శిశు సంక్షేమ శాఖ హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ వినోద్, ఆర్డీఓ వెంకటేష్,జిల్లా సంక్షేమ అధికారి తుల రవి,మొబైల్ క్రెచ్ తెలంగాణ స్టేట్ లీడర్ మాణికప్ప, మొబైల్ క్రెచ్ ప్రోగ్రాం ఆఫీసర్ రాంప్రసాద్, ములుగు సిడిపిఓ కె.శిరీష, ఐసిడిఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- యువకుల స్వచ్ఛంద రక్తదాన శిబిరం**
**- జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన ఝాన్సీ రెడ్డి**
**- వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు**
**- జన్మదినంసందర్భంగా లయన్స్ క్లబ్ వారి అన్నదానం**
**- బిల్లా శివాని రెడ్డి స్మార కార్థం**
**- మంచి నీటి క్యాన్లను పంపిణీ చేసిన ఝాన్సీ రెడ్డి**







**రాయపర్తి, ఆగస్టు 18, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పక్కన గల రాయపర్తి టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో (సెంటర్లో) బస్టాండ్ వద్ద మండల పార్టీ నాయకులతో కలిసి ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలకు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వరదన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మహాదానం. మనం చేసే రక్త దానం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు అన్నారు. జన్మదిన వేడుకలలో ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరపడం సమాజానికి ఆదర్శం. ప్రజాసేవా తపన అందరికీ స్ఫూర్తిదాయకం" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చినారు. వైద్యులు, సిబ్బంది రక్తదాన శిబిరాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. తరువాత మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేసి ఝాన్సి రాజేందర్ రెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతమంది ప్రజలు, కార్యకర్తలు యువకుల అభిమానాన్ని చూర గోనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ అపూర్వ అభిమానం తనను మరింత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడానికి ఉపయోగించుకుం టాను అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తాను అని తెలిపారు. జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సేవా కార్యక్రమం, భారీగా జరిగిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం, రక్తదానం, బిల్లా శివాని స్మారకార్థం బిల్లా సుధీర్ రెడ్డి దంపతులు మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు. వేడుకలతో రాయపర్తి మండల కేంద్రం మారు మోగిపోయింది.

మండలం కార్యకర్తలు యువకులు, ప్రజలతో బస్టాండ్ ప్రాంతం మారు మోగి పోయింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్, టిపిసిసి మాజికార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,పాలకుర్తి దేవాలయం చైర్మన్ కృష్ణమాచారి, ఏఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నంగునూరు అశోక్, మాచర్ల ప్రభాకర్, యాదగిరి, మచ్చ నిలయ, మహాముదు, కళ్యాణ్, అప్రోజు, రమేష్, మండలము లోని వివిధ గ్రామాలకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత ఝాన్సీ రెడ్డికి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు



**రాయపర్తి, ఆగస్టు 18, ప్రజాజ్యోతి :** టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోనీ బస్టాండ్ ప్రాంగణంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆదేశానుసారం జగన్నాథపల్లి గ్రామస్తుడు గుగులోత్ చందులాల్ పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయపర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ కృష్ణమాచార్యులు మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్, గ్రామ యూత్ అధ్యక్షులు కందుకూరి కృష్ణా, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉపాధ్యాయులు టిఎల్ఎంల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలి

**ఎంఈఓ శ్రీనివాస్**



**రాయపర్తి ఆగస్టు 18 ప్రజాజ్యోతి :** ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు టిఎల్ఎంల ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించి పాఠశాలల బలోపేతాని కోసం కృషి చేయాలని ఎం ఈ ఓ శ్రీనివాస్ అన్నారు. రాయపర్తి ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి టిఎల్ఎం మేళా సోమవారం నిర్వహించడం జరిగింది. మేళ కొరకు ముప్పై మూడు పాఠశాలల నుంచి టిఎల్ ఎంలు ప్రదర్శనకు తీసుకురావడం జరిగింది. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గత వారం రోజులుగా కృషిచేసి తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, ఈ వి ఎస్, అంశాల వారీగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ను ప్రదర్శించి విద్యార్థిని విద్యార్థులకు బేసిక్ కాన్సెప్ట్ ఎలా అర్థం చేయా లో వివరించడం జరిగింది. ఇందులో పది టిఎల్ఎం లను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయికి పంపించడం జరిగింది. కార్యక్రమంలో జూరీ మెంబర్లుగా వివిఆర్ ఆచార్య, రమేష్, సురేందర్, గోవర్ధన్ గార్లు వివరించారు. ఎంఇఓ వెన్నం పెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తయారుచేసిన టిల్ఎం పాఠశాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించి పాఠశాలల బలోపేతానికి అదే విధంగా పాఠశాల స్ట్రెంత్ పెరగడానికి తోడ్పడగలరని కోరినారు.

## స్వామివారిని దర్శించుకున్న గ్రంథాలయ చైర్మన్



**మహాదేవపూర్. ఆగస్టు 18. ప్రజాజ్యోతి :** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారిని సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు దర్శించుకు న్నారు. ఆలయంలో స్వామివారికి అభిషేకం అర్చన నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆలయ అర్చ కులు స్వామివారి శేష వస్త్రాల తో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదము అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మంగాని అశోక్ తదితరులు ఉన్నారు.

# బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

## పాపన్న జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించిన గౌడ సంఘం సభ్యులు


తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి): పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధార బోసిన మహా యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిలు గౌడ్ అన్నారు. సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఆయన విగ్రహానికి గౌడ సంఘం సభ్యులతో కలిసి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...నిరంకుశ పాలనకు ఎదురొడ్డి, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన పాపన్న గౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణం అన్నారు.సామాజిక, రాజకీయ సమానత కోసం కృషి చేసిన బహుజన వీరుడు సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే నాడు కేసీఆర్ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిందన్నారు.సామాజిక విప్లవకారుడు సర్దార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని స్మరించుకుంటూ.. జోహార్ పాపన్న గౌడ్ అని నినదించారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ చైర్మన్ పులుసు యాదగిరి, మాజీ ఎంపీపీ గుండగాని రాములు గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్, గడ్డం ఉప్పలయ్య, గుండగాని దుర్గయ్య గుండగాని శీను, పులుసు వెంకన్న, గోపగాని వెంకన్న, బత్తుల జలంధర్, తొట్ల సుధాకర్, చిర్ర దామోదర్, కట్ల మల్లయ్య, పెరుమాళ్ళ రమేష్, గోపగాని రమేష్, తాళ్లపెల్లి యాకయ్య, బత్తుల శీను, లింగాల గణేష్, పొడేటీ రావణ్, తాడూరి సైదులు, చీకటి వెంకన్న, పోడేటి లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

కోదాడ టౌన్, ఆగస్టు 18( ప్రజా జ్యోతి ): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం బహుజనులకి ఆదర్శప్రాయమని వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని గౌడ బిడ్డలు అన్ని రంగాల్లో





ముందుండాలని కోదాడ డివిజన్ గౌడ ఉద్యోగ సంఘ అధ్యక్షులు శ్రీ మండవ ఉపేందర్ కోరారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు బెల్లంకొండ గోవర్ధన్, రాపర్తి రామ నరసయ్య ,ట్రెజరర్ గుండు మట్టపల్లి రావు ,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండు పరుశురాములు ,కొండా వెంకయ్య, బట్టిపల్లి శ్రీనివాస్ ,బత్తిని గోపి నాగమణి , వార్డెన్ చిత్తలూరి పద్మ ముక్క రంగయ్య , కొంపెల్లి శ్రీనివాస్, కొండ వెంకటేశ్వర్లు నరగాని సునీత తదితరులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కార్యదర్శికి వినతి

నాగారం ఆగస్టు 18 ప్రజా జ్యోతి. త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని నాగారం మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన గ్రామస్తులు సోమవారం కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు.గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామానికి వచ్చే




త్రాగునీటి బోరు చెరువు ఆవరణలో ఉండడం వలన ఇటీవలే కురిసిన వర్షానికి చెరువు నిండి చెరువు ఆవరణలో ఉన్నటువంటి బోరులోకి మురికి నీరు వస్తుండడంతో నీరంతా మురికి మయం అయ్యాయని గ్రామస్తులు తాగడానికి నీరు లేక అవస్థలు పడుతున్నారని మురికి నీరు ఎలా తాగాలని అన్నారు.ప్రస్తుతం వ్యవసాయ మోటార్ల వద్ద తాగునీరు తెచ్చుకుంటూ కాలం గడుపుతున్నామని కానీ ఇటీవలే కురుస్తున్న వర్షాలకు తాగునీరు కోసం వచ్చిన వారు ఎక్కడ విద్యుత్ షాక్ కు గురవుతారో అని రైతులు మోటార్ లను బంద్ చేశారని అన్నారు.ప్రతి సంవత్సరం చెరువు నిండితే ఇదే పరిస్థితి ఎదురవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మురికి నీటి వాడకం వలన చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పొర్ల పెద్దిరాజు,పొర్ల మల్లేష్,చెన్నబోయిన సైదులు,చారి,రవీందర్,వెంకన్న తదితరులు పాగొన్నారు.

# నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి**

**అభివృద్ధిలో పరుగులు పెడుతున్న హుజూర్ నగర్ నియోజకవర్గం**

**హుజూర్ నగర్ లో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**హుజూర్ నగర్ నియోజకవర్గంలో విద్య, వైద్యం, తాగునీరు సాగునీరు విద్యుత్,రహదారుల మౌలిక సదుపాయాలకు ఒక యజ్ఞంగా కృషి**

**రాష్ట్ర మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి): నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మూడు కోట్ల అరవై లక్షల రూపాయలతో నిర్మించనున్న ఓపి బ్లాక్ నూతన విభాగం, ధోబిఘాట్, పార్కింగ్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. కోటి ఇరవై లక్షల రూపాయల వ్యయంతో ఆస్పత్రిలో నిర్మించిన డయాలసిస్ రక్త నిధి కేంద్రాలను ప్రారంభించారు. అలాగే మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మిషన్ ను మంత్రి



ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ హుజూర్ నగర్ నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తానని నిరుపేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాల ప్రజలకు విలువైన వైద్య సౌకర్యాలను ప్రజా ప్రభుత్వం ద్వారా అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ధనవంతుడు ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటాడని,నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతని అన్నారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గతంలో హుజూర్ నగర్ లో చిన్న ఆసుపత్రి మాత్రమే ఉండేదని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే మాజీ ముఖ్యమంత్రి రోశయ్యతో మాట్లాడి 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించిన విషయాన్ని గుర్తు చేశారు. హుజూర్ నగర్ నియోజకవర్గంలో వైద్య సదుపాయాలు మెరుగు పరిచేందుకు తాను తపస్సులా యజ్ఞం చేస్తున్నానని అన్నారు. విద్య, వైద్యం, తాగునీరు, సాగునీరు, విద్యుత్, రహదారులలో ప్రగతి సాధిస్తున్నామని ప్రజలు గమనించాలని కోరారు. ఏడున్నర కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని, నాలుగున్నర కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలు మంజూరు కాగా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామస్వామిగుట్ట వద్ద 2160 సింగిల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామని, హుజూర్ నగర్ నియోజకవర్గంలో నూతన రహదారులను మంజూరు చేయించామని, కృష్ణ, మూసి నదులపై కొత్త లిఫ్టులను మంజూరుతో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామని ఈ పనులన్నీ కొనసాగుతున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ కోసం కొత్త సబ్ స్టేషన్ ల మంజూరుతో పాటు, పాత వాటిని పటిష్టం చేస్తున్నామన్నారు. హుజూర్ నగర్ నియోజక వర్గానికి ఐటీఐతోపాటు, అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని మంజూరు అయిందని, నాలుగు కోట్ల రూపాయలతో కొత్త



బస్టాండును మంజూరు చేయించానని తెలిపారు. గరిడేపల్లిలో 250 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించామని, మట్టపల్లి, జాన్ పహాడ్ పుణ్యక్షేత్రాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.యాభై లక్షల రూపాయలతో గుట్ట వద్ద క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే గరిడేపల్లిలో సైతం మంజూరు చేయించామని, గుట్ట వద్దకు రహదారి నిర్మాణానికి 10 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. హుజూర్ నగర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా నెలకొల్పాలని తన తపనని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తన్నీరు మల్లికార్జున రావు, దొంతగాని శ్రీనివాస్, కోతి సంపత్ రెడ్డి, గూడెపు శ్రీనివాస్, కోడి ఉపేందర్, కోలపూడి యోహాన్, అనీఫ్, ముస్తఫా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఎంహెచ్ఓ జయమనోహరి, ప్రాంతీయ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆస్పత్రి వైద్యులు వనజ,రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన కోర్టు భవన నిర్మాణానికి కృషి

## కోర్టుకు వాటర్ కూలర్ అందజేసిన న్యాయవాది జ్ఞాన సుందర్

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో





నూతనంగా నిర్మించనున్న కోర్టు భవన పనుల నిర్మాణం త్వరితగతిన చేపట్టడానికి సహచర న్యాయవాదులతో కలిసి కృషి చేస్తానని బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ పేర్కొన్నారు.జనగాం, తొర్రూరు,సూర్యాపేట,హుజూర్నగర్, కోదాడ, హైదరాబాద్ నుండి తుంగతుర్తి మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు వచ్చే న్యాయవాదులకు, కక్షి దారులకు త్రాగడానికి మంచినీటి వసతి లేకపోవడంతో తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు జ్ఞాన సుందర్ రూ.25000 వేల సొంత ఖర్చులతో 80 లీటర్ల స్టోరేజ్ కెపాసిటీ కలిగిన వాటర్ కూలర్ ను అందజేసి జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ పాషా చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ... కోర్టు పని మీద వచ్చే కక్షిదారులకు, న్యాయవాదులకు త్రాగడానికి సరైన వసతులు లేక సమస్య తీవ్రంగా ఉందని ఇది ప్రాథమిక అవసరమని పేర్కొన్నారు. జ్ఞాన సుందర్ మాట్లాడుతూ... గతంలో బార్ అసోసియేషన్ కొరకు టేబుల్స్, కుర్చీలు, టీవీ తో పాటు న్యాయ శాస్త్ర పుస్తకాలను అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో తుంగతుర్తి కోర్టు బిల్డింగు నిర్మాణం చేయడమే కాకుండా సబ్ కోర్టు మంజూరు చేయించడం కొరకు సహచర న్యాయవాదులతో కలిసి కృషి చేసి సాధిస్తామని తెలియజేశారు.జడ్జి మొదటిసారి బార్ అసోసియేషన్ గదిలోకి వచ్చిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానించిన అనంతరం వాటర్ కూలర్ ను అందజేసిన సందర్భంగా జ్ఞాన సుందర్ ను బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ మరో శివాజీ సర్వాయి పాపన్న

## ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి): సామాన్య గౌడ కుటుంబంలో పుట్టి మొగల్ చక్రవర్తుల ను ఓడించి గోల్కొండ కోట నేలిన యోధుడు భారతదేశ మరో శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...300 ఏండ్ల క్రితం నాటి సుబేదార్లు, జాగీర్దార్ల నియంత పాలన, వారి అరాచకాలను ఎదురించి తెలంగాణ పౌరుషాన్ని చాటిన యోధుడు తొలి తెలంగాణ బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. పాపన్న మొదటి నుంచి తాము స్వీకరించిన ధనాన్ని పేదలకు



పంచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన రాజ్యంలో ఎవరి పనులు వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రజలపై ఎలాంటి పన్నులు వేయలేదన్నారు. తెలంగాణ బిడ్డల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన పాపన్న విగ్రహాన్ని లండన్ లోని ఆల్బర్ట్ మ్యూజియంలో నాటి ప్రముఖ విప్లవ యోధుల సరసన పెట్టడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, సం విధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, సీనియర్ నాయకులు కొండ రాజు,కలకోట్ల మల్లేష్, మోడెమ్ ఉపేందర్, వీరబోయిన రాములు, యాదవ్, లింగమల్లు, అచ్చయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# మండల నూతన రేషన్ డీలర్ మండల అధ్యక్షుడిగా కన్నబోయిన లింగయ్య యాదవ్

నాగారం ఆగస్టు 18 ప్రజా జ్యోతి: మండల పరిధిలోని రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా నాగారం గ్రామానికి చెందిన కన్నెబోయిన లింగయ్య అధ్యక్షుడిగా,ఉపాధ్యక్షులు ఎర్ర పుష్పాంజలి ,కార్యదర్శి గుండగాని వినిత ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . మండల పరిధిలోని ఆయా 16 గ్రామాల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కమిటి తహసిల్దార్ కిషోర్ శర్మకు కమిటీ



పత్రం అందజేశారు. నా నాపై నమ్మకంతో నా అధ్యక్ష ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు. రేషన్ డీలర్ల సంఘం యొక్క సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తా అన్నారు.కార్యవర్గ సభ్యులు శైలజ , మాధవి, నాగమల్లయ్య, నరేష్, సూరయ్య, సత్యనారాయణ , రజిత , దేవకమ్మ, లక్ష్మి మట్టమ్మ , లింగారెడ్డి , ఏకలక్ష్మి తదితరులు ఉన్నారు.


# మార్వాడి షాపులను తనిఖీ చేయాలంటున్న అభ్యుదయ యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు

## నకిలీ వస్తువులు అమ్ముతూ.. జీరో బిల్లులు ఇస్తున్నారంటూ సిటిఓ కార్యాలయంలో కంప్లైంట్

కోదాడ టౌన్, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ఉన్న మార్వాడి షాప్ లను తనిఖీ చేయాలంటూ కోదాడ పట్టణానికి చెందిన అభ్యుదయ యూత్



అధ్యక్షులు తోటపల్లి నాగరాజు కంప్లైంట్ లెటర్ ను ఏ సి టి ఓ సంధ్యకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు తోటపల్లి నాగరాజు మాట్లాడుతూ... ఈనెల 16వ తారీఖున కూరగాయల మార్కెట్ వెనుక మహదేవ్ బ్యాంగిల్స్ షాప్ నందు తమ కుటుంబ సభ్యులతో దుస్తులు కొనుగోలు చేశామని అవి ఇంటికెళ్లి చూసుకొనగా నాణ్యత లేకుండా ఉన్నాయని తిరిగి షాప్ యజమానికి ఇవ్వగా అతను నిరాకరించాడని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే




తమకు ఎటువంటి జిఎస్టి నెంబర్లు లేనటువంటి జీరో బిల్లుని తమకు అంటగట్టాడంటూ ఈ సందర్భంగా తెలిపారు. కోదాడ పట్టణ వ్యాప్తంగా ఉన్న వివిధ మార్వాడి మరియు రాజస్థాన్ షాపుల నందు తనిఖీ చేసి నకిలీ వస్తువులను గుర్తించాలని అలాగే జీరో బిల్లులను ప్రజల అంటగడుతున్న వారిపై చర్యలు కూడా తీసుకోవాలాంటు ఈ సందర్భంగా అభ్యుదయ యూత్ అధ్యక్షులు నాగరాజు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత నివ్వాలి

– జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18.(ప్రజాజ్యోతి)** సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి 69 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకొని రిపోర్ట్ ను కలెక్టరేట్ లో అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, కలెక్టరేట్ ఏఓ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఘనంగా జయంతి ఉత్సవాలు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18.(ప్రజాజ్యోతి)** సోమవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సర్వాయి పాపన్న 1650లో వరంగల్ జిల్లా రఘునాథపాలెం మండలం, కిలాషాపూర్ గ్రామంలో జన్మించారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి 1675లో సర్వాయిపేటలో రాజ్యం స్థాపించారు. గోల్కొండ కోటపై 12,000 మంది గెరిల్లా సైనికులతో దాడి చేసి, వరంగల్%-%భువనగిరి ప్రాంతాలను జయించారు. భువనగిరిని రాజధానిగా చేసుకొని 30 సంవత్సరాల పాటు పరిపాలించారు" అని వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్ నాయక్, డిబిసిడిఓ సయ్యద్ రఫీక్, అసిస్టెంట్ బిసిడిఓ చక్రధర్, గౌడ సంఘం నాయకులు రాజా గౌడ్, పల్లె రమేశ్ గౌడ్, తిరుమల గౌడ్, బహుజన నాయకులు కొత్తపల్లి మల్లయ్య, శివరాములు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులను

# గొర్రెలను కాపాడిన సహాయక బృందాలు

– సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు





**ప్రజాజ్యోతి జుక్కల్ ప్రతినిది ఆగస్ట్ 18** బిచ్కుంద మండలం శెట్లూర్ గ్రామంలో భారీ వర్షాల కారణంగా వరద ఉధృతి పెరగడంతో దాదాపు 656 గొర్రెలు,నలుగురు కాపరులు వాగులో చిక్కుకుపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, విపత్తు సహాయక బృందాలు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఈ రెస్క్యూ ఆపరేషన్ లో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు స్వయంగా పాల్గొని బోటులో ప్రయాణించి పరిస్థితిని పరిశీలించారు. ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టిన బృందాలు తీవ్రంగా శ్రమించి వాగులో చిక్కుకున్న గొర్రెల కాపరులను, గొర్రెలను సురక్షితంగా బయటికి తీసుకువచ్చారు. ఊహించని పరిణామంతో వరద గుప్పిట్లో చిక్కుకొని ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బిక్కు బిక్కుమంటున్న గొర్రెల కాపరులను, వారి గొర్లను కాపాడటంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు, సహాయక బృందాలకు కాపరులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విపత్కర పరిస్థితుల్లో నియోజకవర్గంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలలో తానే స్వయంగా పాల్గొనడం పట్ల జుక్కల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమములో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు ఉండడం వల్ల అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని సూచించారు. ఏదైనా సహాయం కావాల్సి వస్తే తనను సంప్రదించాలని చెప్పారు.

# గాంధారిలో వరదల రాకపోకలకు అంతరాయం

అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచన



**గాంధారి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి)** గత కొన్ని రోజులుగా గాంధారి మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు సర్వాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనివల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, సుమారు 30 సంవత్సరాల క్రితం సర్వాపూర్ వాగుపై నిర్మించిన బ్రిడ్జి చాలా లోతులో ఉండటంతో, భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద నీరు బ్రిడ్జి మీదుగా పారుతుంది. దీంతో గాంధారి-బాన్సువాడ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ప్రత్యామ్నాయంగా నిజామాబాద్ లేదా ఎల్లారెడ్డి మీదుగా సుదూర ప్రయాణం చేసి బాన్సువాడ వెళ్లాల్సి వస్తుంది. ఈ సమస్య ప్రతిసారీ పునరావృతం కావడంతో మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదలు రాకుండా ఉండేలా కొత్త వంతెన నిర్మించాలని స్థానిక అధికారులు, వాహనదారులను కోరుతున్నారు. ఈ మార్గంలో ప్రయాణించేవారు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. వర్షాలు తగ్గే వరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కూడా వారు కోరారు.



# గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగానే ఆన్లైన్ ద్వారా సమాచారం ఇవ్వాలి

– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య



**సిరికొండ ఆగస్టు 18( ప్రజా జ్యోతి)** గణేష్ విగ్రహ ప్రతిమల ఏర్పాటుకు ఆన్ లైన్ ద్వారా సమాచారం ముందుగానే అందించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య గణేష్ ఒక పత్రికా ప్రకటనలో మండలి వారికి తెలిపారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ అనుకూలమైన వినాయక చవితి జరుపుకోవాలి. గణేష్ మండపాల వద్ద నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తప్పనిసరి తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు. సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకునే కలిసికట్టుతనమని, నిజామాబాద్ పోలీస్ కమిషనరేటు ప్రజల సొంతమని, రానున్న వినాయక చవితి ఉత్సవాలను నిర్విఘ్నంగా జరుపుకోవడంలో ఉత్సవ కమిటీలు, యువజన సంఘాలు మీ పోలీసులకు సహకరించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్ అన్నారు. ఈ నెల 27న వినాయక చవితి పండుగను పురస్కరించుకుని అన్ని గణేష్ మండపములకు సెక్యూరిటీ ఇవ్వడానికి మరియు పాయింట్ బుక్ ఏర్పాటుకోసం ముందుగానే సమాచారం ఇవ్వగలరు. కావున నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లన్నిటిలో అన్ని గ్రామాలలోని ఆయా వీధులలో గణపతిని ప్రతిష్టించుకునే సంఘాల వారు / కాలనీల వారు ఈ దిగువ తెలియజేసిన లింక్ ద్వారా సమాచారం అందించాలి. %http://policeportal.tspolice.gov.in/index.htm

**భక్తులకు విగ్రహ తయారుదారులకు విజ్ఞప్తి**

ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను వాడకం చేయాలి. విగ్రహ తయారీదారులందరు సేంద్రీయ పెయింట్లు వాడాలి. మండపాల నిర్వాహకులు అగ్ని ప్రమాదం సంభవిస్తే ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. వర్షం వచ్చినప్పుడు తీసుకోవల్సిన భద్రతా చర్యలు ముందుగా ఏర్పాటు చేసుకోవాలి. మండపాల నిర్వాహకులు కొంతమంది స్వచ్ఛంద సేవకులు 24 గంటల పాటు మండపాల వద్ద అందుబాటులో ఉండేలా చూసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య తెలియజేశారు.

# పసుపు పంటకు వర్షం తాకిడి: ఆందోళనలో రైతులు



**మోర్తాడ్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి )** పసుపు పంటకు వర్షం తాకిడి రైతులకు ఆందోళన కల్గిస్తోంది. మే చివరి వారంలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు కురవడంతో ఖరీఫ్ సీజన్ ముందుగానే ప్రారంభమైందని చెప్పవచ్చు. అందులో భాగంగా పసుపు మొక్కజొన్న పంటను ఎక్కువ మొత్తంలో సాగు చేశారు. దేశంలో పసుపు సాగు విషయంలో నిజామాబాద్ జిల్లా ముందు స్థానంలో ఉండగా అందులో ఆర్మూర్ డివిజన్ దే సింహభాగం. గడిచిన నాలుగైదు సంవత్సరాలుగా గిట్టుబాటు ధర విషయంలో ఏర్పడ్డ ఊగిసలాట పసుపు సాగు విషయంలో తీవ్ర ప్రభావాన్ని చూపించిందనే చెప్పవచ్చు. ఈసారి నిజామాబాద్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు కావడం పసుపు రైతులు కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఉద్యానవన శాఖ అధికారులు లెక్కల బట్టి చూస్తే ఈసారి ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని ఉమ్మడి ఎనిమిది మండలాలలో పసుపు సాగు విస్తీర్ణం మళ్ళీ పునర్ వైభవాన్ని సంతరించుకుందనే చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో రైతులు ఎక్కువగా బోరుబావులకిందనే పంటలు సాగు చేస్తుంటారు. వర్షాకాలంలో ఆశించిన వర్షాలు కురువకపోగా ఆందోళన చెందిన రైతులకు గత వారం రోజులుగా కురుస్తున్న చిరుజల్లులు కొంత ఆనందాన్ని ఇచ్చాయి. రాష్ట్రమంతా వర్షాభావ పరిస్థితులు కనిపిస్తున్న ఆర్మూర్ డివిజన్ పరిధిలోని గ్రామాల్లో మాత్రం అంతగా వరుణుడు కరుణించలేదని చెప్పవచ్చు. అయితే గడిచిన నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో పంట పొలాల్లో ముఖ్యంగా పసుపు పంట భూముల్లో భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. ఇదే రైతుల ఆందోళనకు కారణం అవుతుంది. ప్రస్తుతం ఎదుగుదల లో ఉన్న పసుపు పంటలో నేను నిలిచిపోతే తద్వారా దుంప కుళ్ళు ఆకుముడుత తెగుళ్ల సోకే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయని అధికారులు చెప్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో గంపెడు ఆశలు పెట్టుకుని పసుపు పంటను సాగు చేసిన రైతులు పంట భూముల్లో నిలిచిపోయిన నీటిని తొలగించే పనులలో బిజీ అయిపోయారు. దీని విషయంలో అధికారుల సూచనలు పాటించాలని, తద్వారా పసుపు పంటను పూర్తిస్థాయిలో కాపాడుకోవచ్చని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది.

**పంటలో జాగ్రత్తలు పాటించండి**

పసుపు రైతులకు అధికారులు చేస్తున్న సూచనలను తప్పకుండా పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పసుపు తోటలు ప్రస్తుతం ఎదుగుతున్న దశలో వున్నాయని ఈ నెలలో అధిక వర్షాల వల్ల పసుపు తోటలలో నీరు నిలిచిన నేపథ్యంలో అధిక తేమ వల్ల పంటకు దుంప కుళ్ళు వచ్చే అవకాశముందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కావున రైతులు తమ పసుపు భూములలో నీరు నిలవకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు అధికంగా ఉన్న నీటిని తొలగించాలని స్పష్టం చేస్తున్నారు. దాంతో పాటుగా వర్షాలు ఆగిపోయిన తర్వాత పంట కు తెగుళ్ల సోకకుండా ఉండడానికి గాను 500 గ్రాముల కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా రోడోమైల్ మందులను ఎకరా భూమి తడిచేవిధంగా చల్లుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ పసుపు పంట మొక్కల ఆకులు తెల్లగా మారితే మల్టీకె లేదా యూరియా 5గ్రాముల వంతున పిచికారి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఏదైనా సంశయం వుంటే మరిన్ని వివరాల కోసం కమ్మర్పల్లీ పసుపు కేంద్రం శాస్త్రవేత్తలను సంప్రదించాలని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

## వరలక్ష్మీ ఆలయ నిర్మాణ శంకుస్థాపన



**బిక్కనూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు మండలంలోని ఇస్సన్నపల్లి గ్రామంలో సోమవారం రోజు వరలక్ష్మీదేవి ఆలయానికి గ్రామస్తులంతా కలిసి ఆలయ నిర్మాణ పనులను ప్రారంభించారు .ఇందులో భాగంగా చివరి శ్రావణ సోమవారం కావున పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సహాయ కార్యదర్శి గుడిసె చిన్న యాదగిరి మరియు విట్టల్, రాములు, యాదగౌడ్ ,నర్సాగౌడ్,పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం జరిగింది.

## జాతీయ నులిపురుగుల మాప్ అప్ డే



**భిక్కనూరు ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం అన్ని పాఠశాలల్లో జాతీయ నులిపురుగుల దినోత్సవం మాప్ అప్ డే నిర్వహించడం జరిగింది. 11/8 /2025 రోజు పిల్లలకు ఆల్బెండజల్ మాత్రలు ఇవ్వడం జరిగింది జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 98% కవరేజ్ జరిగింది అని ,వైద్యాధికారి య మీమా తెలుపుతూ, ఈ ప్రోగ్రాంకు సహకరించిన అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, జూనియర్ కాలేజ్ స్టాఫ్ కు, సాంఘిక సంక్షేమ హాస్టల్ సిబ్బందికి వైద్య ఆరోగ్య సిబ్బంది అయిన ఆశలు, కర్యకర్తలు ధన్యవాదాలు తెలిపారు.



### కొండాపూర్ లో 233 కొత్త రేషన్

## కార్డులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**సిరికొండ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆదేశంతో కొండాపూర్ గ్రామంలో నూతనంగా వచ్చిన 233 రేషన్ కార్డులను పంపిణీ చేశామని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్ల బుచ్చన్న తెలిపారు. రేషన్ కార్డులు తీసుకున్న బాధితులు ముఖ్యమంత్రి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ప్రశాంత్ సీనియర్ నాయకులు శ్రీధర్ కిషోర్ గౌడ్ జగన్ జీవన్ సంజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### విజయవంతమైన తెలంగాణ

## యూనివర్సిటీ న్యాయ కళాశాల మూట్ కోర్టు





**సిరికొండ ఆగస్టు 18( ప్రజా జ్యోతి)** డిచ్పల్లి తెలంగాణ యూనివర్సిటీలో న్యాయ కళాశాలలో సోమవారం మూట్ కోర్టునిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి నిజామాబాద్ న్యాయవాది రామగౌడ్ న్యాయమూర్తిగా వ్యవహరించినారు. ఈ కార్యక్రమంలోఒక నేరస్తుడైన వ్యక్తి తన రోజువారీ అవసరాలను తీర్చుకోవడానికి చేసిన సైబర్ నేరంపై విద్యార్థులకు అవగాహనకల్పించినారు. అనంతరం జరిగిన వాద ప్రతివాదనలలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రాతినిధ్యం కొరకు సగం మంది విద్యార్థులు మరియు నిందితుల తరపున సగం మంది విద్యార్థులు హాజరై వాద ప్రతివాదనతో కార్యక్రమం ఆత్యంతం ఆసక్తిగా నిర్వహించినారు. దీని ఆధారంగా క్రిమినల్ కేసులలో క్రిమినల్ కోర్టులు ఎలా పనిచేస్తాయో విద్యార్థులు సమగ్రంగా అర్థం చేసుకున్నారు. న్యాయమూర్తి శ్రీ రామగౌడ్ విద్యార్థులకు క్రిమినల్ విషయాలలో నిందితుల హక్కులను మరియు చట్టంలో వారికి సంబంధించిన నిబంధనలు ఏ విధంగా పరిష్కరిస్తారో వివరంగా తెలిపారు. ఈ మూట్ కోర్టు ద్వారా నేర విషయాలలో నిందితుల నిజమైన కోర్టు విధులు మరియు హక్కులను అర్థం చేసుకోగలమని విద్యార్థులు భావించారు. ఈ మూట్ కోర్టు నిర్వహణ కార్యక్రమంలో డాక్టర్ కె. ప్రసన్న రాణి, ప్రిన్సిపాల్ మరియు హెడ్,డాక్టర్ బి. స్రవంతి, బిఓఎస్, డాక్టర్ ఎం. నాగజ్యోతి, లా ఫ్యాకల్టీ సభ్యులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు కులుతున్న పెంకుటిల్లులు







**ఎడపల్లి ఆగస్ట్ 18 (ప్రజాజ్యోతి)** ఎడపల్లి మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని మంగల్ పాడ్ గ్రామంలోని ఐదుగురికి చెందిన నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. వివరాల్లోకి వెళితే గ్రామంలోని దళితవాడలో ఉంటున్న దులిపాల లింగయ్య, బుడ్డ చిన్న అబ్బయ్య, పెంట చిన్న సాయిలు, కుమ్మరి భూమయ్యకు చెందిన నివాసపు పెంకుటిల్లు వర్షాలకు ముందుభాగం పాక్షికంగా దెబ్బతిని కూలిపోయాయి. వారికి పునరావాసం కల్పించేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి చర్యలు చేపట్టారు. వర్షాలు ముగిసేంతవరకు తాత్కాలికంగా ప్రభుత్వ కార్యాలయల్లో ఉంచేందుకు ఆయన చర్యలు తీసుకున్నారు. జూలుపాల లింగయ్య నివాసపు ఇల్లు ఊరువడంతో అదే కాలానిలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయన కుటుంబానికి పునరావసం కల్పించారు. అలాగే దళితవాడలో ఉన్న బుడ్డ చిన్న అబ్బయ్య నివాస పెంకుటిల్లు ముందు భాగం కూలిపోవడంతో కుటుంబానికి, పునరావాసం కల్పించేందుకు బస్టాండ్ సమీపాన ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆయనకు వసతి కల్పించారు. కుమ్మరి భూమయ్యకు చెందిన నివాసపు పెంకుటిల్లు సైతం శిథిల వ్యవస్థకు చేరుకొని కూలిపోయే దశలో ఉండడంతో అది గమనించిన గ్రామపంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి భూమయ్యకు గ్రామ పంచాయితీలో వసతి కల్పించేందుకు చొరవ చూపారు. పెంట చిన్నసాయిలు కు చెందిన నివాసపు పెంకుటిల్లు పాక్షికంగా దెబ్బతిని కూలిపోవడంతో ఆయనకు పక్కింటి వారితో మాట్లాడి సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటానని అలాగే తక్కెల సంజీవ్ కు చెందిన నివాసపు పెంకుటిల్లు ముందు భాగం పూర్తిగా దెబ్బ తిన్నదని కార్యదర్శి రామిరెడ్డి తెలిపారు. గ్రామంలో పురాతన నివాసపు పెంకుటిల్లు ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఎడతెరపిలేని భారీ వర్షాలకు సోమవారము దెబ్బతిన్న నివాసపు పెంకుటీల్లను, ఆ కుటుంబాలకు పునరావాసం కల్పించిన వివరాలను ఎడపల్లి తాసిల్దార్ దత్తాద్రి కి సమాచారం అందించినట్లు పంచాయతీ కార్యదర్శి రామిరెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కారోబారి సుప్పాల పద్మావతి, మాజీ సర్పంచ్ రాన్ బోడ్ రాజమణి పోశెట్టి, సిబ్బంది వసంత, శేఖర్, కుంట సంతోష్ తదితరులు ఉన్నారు.

## సీసీ కెమెరాల నిఘా నీడలో
# బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని మజీద్‌పల్లి

– సీసీ కెమెరాలు ప్రారంభించిన తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి



వర్గల్ తేదీ: 18-ఆగస్టు ప్రజాజ్యోతి నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మజీద్ పల్లి జై దుర్గా భవాని డ్రైవర్స్ అసోసియేషన్ వారి సహాయ సహకారాలతో మజీద్ పల్లి గ్రామంలో (04) సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈరోజు తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి, దాతలతో కలిసి ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన డ్రైవర్స్ అసోసియేషన్ మెంబర్లను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపినారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపినారు. సీసీ కెమెరాలు ఉండి పని చెయ్యని గ్రామాలలో, సిసి కెమెరాలు లేని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు రిపేర్ చేయడానికి డివిజన్ పోలీసులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భవాని డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు యువకులు, విపిఓ భాస్కర్ రెడ్డి, ఏఎస్ఐ ప్రేమ్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్ల వెంకటాపూర్ చెరువు మత్తడి దుంకుతున్నలో
## లెవెల్ కల్వర్టును పరిశీలించిన తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి

– శ్యామలపల్లి గ్రామంలో ఉన్న చెరువును సందర్శించారు
– రోడ్డుకు ఇరువైపులా కోన్స్ రెండు వైపులా రోప్ కట్టడం జరిగింది
– రోడ్డుకు ఇరువైపులా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది



వర్గల్ తేదీ: 18-ఆగస్టు ప్రజాజ్యోతి బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని బంగ్లా వెంకటాపూర్ చెరువు నిండి మత్తడి దుంకుతున్నందున లో లెవెల్ కల్వర్టు నుండి నీరు ప్రవహిస్తున్నందున మక్త మాసాన్ పల్లి నుండి బంగ్లా వెంకటాపూర్, బంగ్లా వెంకటాపూర్ నుండి మక్త మాసాన్ పల్లి వెళ్లే ప్రజలు రైతులు ఎవరు కూడా కల్వర్టు దాటే ప్రయత్నం చేయవద్దని తొగుట సిఐ లతీఫ్, బేగంపేట ఎస్ఐ మహిపాల్ రెడ్డి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా కోన్స్, మరియు రెండు వైపులా రోప్ కట్టడం జరిగింది, మరియు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఎక్కడైనా చెరువులు కుంటలు నిండి రాకపోకలకు ఇబ్బంది కలిగితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని లేదంటే డయల్ 100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## యూరియా కొరతపై
# రైతులను తప్పుదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి



బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 18: కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రానికి మూడు లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అదనంగా సరఫరా చేసినప్పటికీ, రబీ సీజన్‌కు యూరియా కొరత ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తప్పుడు ప్రచారం చేస్తుందని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, 2024–2025 వ్యవసాయ సీజన్‌కు కేంద్రం 12.02 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసిందని, డిమాండ్ కేవలం 9.5 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమేనని,అయిన కొరత ఎందుకు ఏర్పడింది అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. మోదీ ప్రభుత్వంలో దేశవ్యాప్తంగా రైతులకు తగినంత ఎరువుల సరఫరాను అందించడానికి, నల్ల బజారుకు ఎరువులను తరలించకుండా చర్యలు తీసుకున్నారని, యుపిఎ పాలనలో రైతులు దానిని పొందడానికి క్యూలో నిలబడవలసి వచ్చిందని ఆయన అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను సరిగ్గా చెల్లించడంలో తన వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని, ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన 15,000 రూపాయలను నుండి 12,000 రూపాయలకు తగ్గించిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రూ.2 లక్షల వరకు ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తర్వాత రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీయేనని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న స్థానిక ఎన్నికలలో తప్పకుండా బుద్ధి చెప్తారని అన్నారు.

## గ్రామాల ప్రజలను తక్షణమే అధికారులు అప్రమత్తం చేయాలి

– హల్ది వాగును పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 18 తూప్రాన్ మండలంలోని సోమవారం కిష్టాపూర్, ఆబోతుపల్లి సమీపంలో గల హల్ది వాగు భారీగా పొంగుతున్న నేపథ్యంలో ఘటన స్థలికి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేరుకొని పరిశీలించారు. హల్దీ వాగు గత ఐదు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు గాను కిష్టాపూర్ ఆయకట్టు భారీగా పొంగిపొర్లుతుంది. యావపూర్ సమీపంలో ఉన్న హల్దీవాగు వరద భారీగా పోటెత్తింది. ఈ నేపథ్యంలో ఆబోతుపల్లి లోని హల్ది వాగు తీవ్ర రూపం దాల్చింది.ఇందులో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ సమీప గ్రామాలైన కిష్టాపూర్, గుండ్రెడ్డిపల్లి, ఆబోతుపల్లి, వెంకట రత్నాపూర్ గ్రామాల ప్రజలను తక్షణమే అధికారులు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు వెళ్లకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులతో హెచ్చరించారు.

## పోలీసులు సివిల్ తగాదాలో జోక్యం చేసుకుంటే చర్యలు తప్పవు

– జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ హెచ్చరిక



మెదక్ (ప్రజాజ్యోతి) సివిల్ తగాదాల్లో ఎవరైనా పోలీస్ లు తల దూర్చిన శాఖ పరమైన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస్ రావ్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీసులు సివిల్ విషయాలలో ఎవరు కూడా తలదూర్చవద్దని ఎవరైనా ఇది వరకు సివిల్ తగాదాలో పోలీసుల ద్వారా జిల్లాలో ఎవరైనా బాధింపబడినట్లైతే పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ కు గాని( ౦91 87126 57888) లేదా నేరుగా వచ్చితనను కలవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు



కొమురవెల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో మోకు దెబ్బ ఆధ్వర్యంలో తెలంగాణ తొలి బహుజన చక్రవర్తి మహారాజ్ శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని కొమురవెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని ఐనాపూర్, రసులాబాద్, గౌరాయపల్లి, పోసాన్పల్లి, గురువన్న పేట, మర్రి ముత్యాల, కిష్టంపేట, రాంసాగర్ గ్రామాలలో పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బిగౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామి గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పాపన్న జయంతి మరియు వర్ధంతి అధికారికంగా జరిగింది. మరియు ఈ ప్రభుత్వం పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బెట్టలని ఈరోజు భూమి పూజ చేయడం చాలా సంతోషం వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేసి జయంతి వర్ధంతిలకు ప్రభుత్వం అన్ని గ్రామాలలో నిర్వహించాలని పాపన్న చరిత్రను తెలియజేయాలని కోరుతున్నాం గీత కార్పొరేషన్ చైర్మన్ ను వెంటనే నియమించి గీత కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మరియు గత ప్రభుత్వంలో హైదరాబాద్లోని కోకాపేటలో గౌడ భవనాన్ని భూమి పూజ చేయడం జరిగింది ఆ భవనానికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు దాన్ని ఇప్పటివరకు పని పూర్తి చేయలేదు కావున వెంటనే ఆ భవనాన్ని పూర్తి చేసి గౌడ కులస్తులకు ఇవ్వాలని కోరుతున్నాం ప్రతి ఒక్క బహుజనుడు ప్రతి ఒక్క గీతా కార్మికుడు పాపన్న జయంతిలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరుగుతుంది ఈరోజునుండి పది రోజులపాటు పాపన్న జయంతులను గ్రామ గ్రామాన జరుపుకోవాలని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ముఖ్యఅతిథిగా పిఏసిఎస్ చైర్మన్ మేరు కృష్ణ, మూకు దెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు ముత్యం నర్సింలు గౌడ్, కొమురవెల్లి మండల అధ్యక్షుడు మేరు కృష్ణ గౌడ్, పిసిసి డైరెక్టర్ బత్తి నర్సింలు గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, మెరుగు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముత్యం విజయ్ కుమార్ గౌడ్,వెంకటేశం గౌడ్ మోకు దెబ్బ యూత్ జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్,నాయకులు మెరుగు నరేష్ గౌడ్, లింగంపల్లి కనకరాజు రాములు చారి,రమేష్ ,ఎల్లయ్య అశోక్,కనకయ్య,నారాయణ మహేష్, కనకయ్య,శివ చింటూ కిష్టయ్య మల్లయ్య వివిధ గ్రామాల గౌడ సంఘ నాయకులు, బహుజన నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ జయంతి వేడుకలు



నంగునూరు( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నంగునూరు గ్రామ శాఖ గౌడ సంఘం అధ్యక్షులు జాగీరు ఎల్లగౌడ్ సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు, గొప్ప బహుజన విప్లవకారుడు కుల, మత, జాతి వర్గ విభేదాలు లేని సమాజం కోసం దాదాపు 350 ఏండ్ల కిందటే కృషి చేసిన బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆధిపత్య అగ్రకుల పాలకులు బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని తొలి బహుజన రాజ్య స్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు. నాడు గోల్కొండ స్వాధీనం చేసుకొని సాటిలేని యుద్ధ నైపుణ్యాలతో బహుజనులను కులవృత్తులను ఏకం చేసిన గొప్ప వ్యక్తి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోల మహేందర్ గౌడ్, కోలశ్రీధర్ గౌడ్, కోల ఉమాకర్ గౌడ్, బూరుగు నర్సింలు గౌడ్, కోల యాదగిరి గౌడ్, ఖాతా నర్సింలు గౌడ్, ముష్కీర్ పరశురాములు గౌడ్ గోనేపల్లి సిద్దేశ్వర్ గౌడ్, గోనేపల్లి శివగౌడ్, కోల సతీష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కృష్ణ, వంశీ, రాము కోల కనకయ్య గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్‌తో తండ్రి కొడుకులు మృతి



చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్టు 18 మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన ముర్తి గజేందర్ రెడ్డి (55) కుమారుడు రాజిరెడ్డి (25) తండ్రి కొడుకులు తన వ్యవసాయ పొలం వద్ద మొక్కజొన్న పంట వద్ద పనులు చేస్తుండగా కరెంటు షాక్ తగిలి మృతి చెందిన సంఘటన వెలువుని కంటతడి పెట్టిస్తోంది. వ్యవసాయ బావి వద్ద మొక్కజొన్నకు పంటకు అడవి పందుల కోసంఏర్పాటుచేసి కంచె కు ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వైరు తగిలి తండ్రికొడుకు లు అక్కడికక్కడే మృతిచెందారు కుమారుడు మిట్టపల్లి %అంలీ% కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు కూతురు వివాహం నాలుగు రోజుల క్రితమే జరిగింది ఇంతలోనే ఈ సంఘటన జరగడంతో కుటుంబం మొత్తం శోక సముద్రంలో మునిగి పోయినారు గ్రామంలో మొత్తం విషాదఛాయలు చోటు చేసుకున్నాయి.

## రైతులకు యూరియా
# అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

– బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బిగుళ్ల మోహన్ ధ్వజం



బెజ్జంకి ప్రజా జ్యోతి ఆగస్టు 18 కాంగ్రెస్ పాలనలో కనీసం రైతులు సాగు చేసిన పంటలకు యూరియా అందించలేని దౌర్భాగ్యం నెలకొందని బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బిగుళ్ల మోహన్ ధ్వజమెత్తారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక రైతు కూడా ఎరువుల కోసం రోడ్డెక్కిన దాఖలాలు లేవన్నారు. కేసిఆర్ రైతుల సంక్షేమాన్ని కోరితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. నిత్యం మండల కేంద్రంలో రైతులు యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారని, పంటకు సరిపడే ఎరువులు అందించడంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. రైతుల గోసలు, కష్టాలు కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలకు పట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం ఉండదని, ఎద్దు ఏడ్చిన ఎవుసం ఉండదని నానుడిని గతంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చెప్పారని గుర్తు చేస్తూ, కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు ఆ నానుడిని నిజం చేస్తున్నాయని, రైతుల ఉసురు ప్రభుత్వానికి తప్పకుండా తగులు తుందన్నారు.

# బడుగుల కోసం పోరాటం చేసిన యోధుడు

– మొగల్ సామ్రాజ్యాన్ని అణచివేసిన మహావీరుడు – శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ – గౌడ సంఘం అధ్యక్షుడు శేఖర్ గౌడ్



కొల్చారం ప్రజాజ్యోతి: ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు. మొగల్ సామ్రాజ్యాన్ని ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చేసిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని గ్రామశాఖ గౌడ సంఘం అధ్యక్షుడు ధూతిపురం శేఖర్ గౌడ్ కొనియాడారు.సోమవారం సర్వాయి పాపన్న 375 వ జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఉన్న పాపన్నగౌడ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బలహీన వర్గాలు తెలంగాణాలో మొఘల్ రాజు అప్పటి పాలకులు, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీందారులు, జాగీరులు, దొరలు, భూస్వాములు వేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగరవేయాలని నిర్ణయించాడు. ఆదిశగా ప్రస్థానం ప్రారంభించినమహాయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.అయితే పాపన్నకు ఎలాంటి నాయకత్వం కాని, వనంకాని, అధికారం కాని లేవు. గెరిల్లా సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలుసైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ రాజు ధనాగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరువాత పోగడదానికి గెరిల్లా సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అత ని 10 వేల నుండి 12 వేల సైన్యాన్ని విస్తతరాగా పెంచడానికి అవసరమైన సంఖ్యక సాక్ష్యం, పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి 1887–1724 వర అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడని తెలిపారు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్ర మించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1978 వరకు తాటి కొండ, వేముల కొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించిన చరిత్ర పాపన్న గౌడ్ దని పేర్కొన్నారు.శ్రీకాంత్ గౌడ్, విఠల్ గౌడ్, దాసు గౌడ్,ఉపేందర్ గౌడ్, రామకృష్ణ గౌడ్, సత్య గౌడ్,మొగుల గౌడ్,శ్రీహరి గౌడ్, కిష్టగౌడ్,శ్రీనివాస్ గౌడ్, విట్టల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,నారగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్





నర్సాపూర్ (ప్రజాజ్యోతి) సర్దార్ సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శమని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పలువురు గౌడ సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు అంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, మెదక్ జిల్లా భాజపా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ పాల్గొని పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు, నాటి పాలకుల నిరంకుశ పాలనపై యుద్ధం చేసిన యోధుడు, రావకపు దోపిడీని వ్యతిరేకించిన దీశాలి అని ఆయన గొప్పతనాన్ని చాటారు. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కోసం సర్వాయి పాపన్న పాటు పడ్డారని పేర్కొన్నారు. దొరలు, పెత్తందారుల ఆధిపత్యాన్ని అణచివేతకు ఎదురొడ్డి పోరాడిన వీరుడు, బలహీన వర్గాల అభివృద్ధికి నిత్యం పరితపించిన యోధుడు పాపన్న గౌడ్ అని ఆయన స్ఫూర్తితో ముందుకెళ్లాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ గుప్త, నర్సాపూర్ మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, లలిత నర్సింగ్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు అంజనేయులు గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం, హత్నూర మండల క్రిష్ణ శివ్వంపేట్ మండల నాయకులు మన్నే శ్రీనివాస్, శివ ప్రసాద్ గౌడ్, మహేష్, సుధీర్ కుమార్ గౌడ్,అజ్మత్,అంజనేయులు, మల్లేష్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు, %బీూ×% నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ 3 రెస్టారెంట్ ప్రారంభం అభినందనీయం

**– ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కుమారుడు చింత సాయి**




**మోమిన్ పేట్ ఆగస్టు 18 ప్రజాజ్యోతి :** సదాశివపేట మండలంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఎఫ్ 3 రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సొంతంగా వ్యాపారం ప్రారంభించడం అభినందనీయమని నలుగురికి ఉపాధి ఇచ్చేలా ఈ ఎఫ్ 3 రెస్టారెంట్‌ను ప్రారంభించడం అభినందనీయమని ఆయన అన్నారు మో మిన్ పేట్ మండలం దుర్గం చెరువు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హరి శంకర్, పి శ్రీనివాస్ ఇద్దరు కలిసి సదాశివపేట్ లో ఎఫ్ 3 ఫ్యామిలీ రెస్టారెంట్ ఏర్పాటు చేయడం సంతోషం అని సర్పంచ్ పదవి కాలం సమయము అయిపోయిన తర్వాత తాను సదాశివపేటలో ఎఫ్ త్రీ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించారు పదిమంది ఆకలని తీర్చాలని ఆశతో ఆయన ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ హోటలను ప్రారంభించడం జరిగింది ఆయన తోడుగా శ్రీనివాస్ ఇద్దరు కలిసి ఒక ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్త ప్రభాకర్ కుమారుడు చింత సాయి చింత గోపాల్ బి ఆర్ ఎస్ పార్టీ మో మిన్ పేట్ మండలం అధ్యక్షుడు వెంకట్, మండల్ బి ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచులు పార్టీ సీనియర్ నాయకులు దుర్గం చెరువు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు గ్రామ పెద్దలు యువజన సంఘాల నాయకులు యువకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆపదలో చేయూత... సీఎం సహాయనిధి

**– నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట్ వాసులు ఎన్. సంజీవ్ కుమార్ గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు ఎం న్ జె ఇంస్టిట్యూషన్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్తోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ.5,00,000/–ల సీఎం సహాయనిధి–ఎల్వోసీని మంజూరి చేయించారు. రూ5,00,000/–(అయిదు లక్షల రూపాయలు) సీఎంర్ఫ్–లోక్ మంజూరి పత్రాలను ఎన్. సంజీవ్ కుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, రజాక్, సమీర్ ఖాన్, అమీర్, షఫీ, శంకర్, అజీమ్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక సేవకుడు సందీప్ కుమార్ కలకుర్తికి ప్రతిష్టాత్మక "డా. బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు" ప్రదానం




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** సామాజిక సేవలో విశేష కృషి చేసి, పేద మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న శ్రీ సందీప్ కుమార్ కలకుర్తికి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు లభించింది. ఈ అవార్డు కార్యక్రమాన్ని యూనివర్సిటీ ఆఫ్ టోలోసా–మెక్సికో, ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్స్ అకాడమీ–యూకే లిమిటెడ్లు నిర్వహించారు. ఈ సంవత్సరం 2025 ఆగస్టు 17న మహారాష్ట్రలోని సోలాపూర్‌లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు పెద్దలు, విద్యావేత్తలు మరియు సామాజిక నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమాజ సేవలో నిరంతరం కృషి చేస్తున్నందుకు యూనివర్సిటీ ప్రత్యేక సిఫారసు మేరకు ఈ అవార్డు కలకుర్తి సందీప్ కుమార్కి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన సందీప్ కుమార్ కలకుర్తి ఈ అవార్డును తన సమాజానికి అంకితం చేస్తూ, తన ప్రయాణంలో తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ అంతర్జాతీయ గుర్తింపు డా. బి.ఆర్. అంబేద్కర్ సమానత్వం, న్యాయం మరియు సాధికారత స్ఫూర్తికి నిలువుటద్దమని పేర్కొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

**– పాపన్నగౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన**
**– జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**కలెక్టరేట్, మహేశ్వరం, ఆగస్టు 18, (ప్రజా జ్యోతి) :** ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనుండటం హర్షనీయమని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా కలెక్టరేట్లోని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ జిల్లా ఆధ్వర్యంలో జరిగిన వేడుకకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాపన్నగౌడ్ గౌడ కులవృత్తిని ఎంచుకుని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారని తెలిపారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్యస్థాపన చేసిన సర్వాయి పాపన్నగౌడ్ అందరికీ ఆదర్శనీయుడని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే దృష్టికి %।% తెస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా బీసీ విద్యార్థులకు విద్యలో నైపుణ్యం కోసం ప్రత్యేకంగా శిక్షణా తరగతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, డీఆర్ ఓ సంగీత, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి కేశూరాం, బీసీ ఫ్రంట్ నాయకుడు, మల్లేష్ యాదవ్, సుధాకర్ గౌడ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి) :** ప్రజావాణికి వచ్చే ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికివచ్చిన ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారము సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌కు విన్నవిస్తూ భూ సమస్య లు,ఇందిరమ్మ ఇల్లు, ఎలక్ట్రిసిటీ, గ్రామ పంచాయతి, విద్యా శాఖ, ఆసరా పెన్షన్‌లకు సంబందించి ఫిర్యాదు లు సమర్పించారు. ప్రజా ఫిర్యాదులను సంబంధిత అధికారులు పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఫిర్యాదు దారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. జిల్లా అధికారులనుద్దేశించి జిల్లా లో జరిగే స్కూల్స్ పెయిన్ టింగ్ పనులు, మైనర్ రిపేర్ పనులు, బయో మెట్రిక్ అటెండెన్స్, ప్యాడి ప్రొక్యూర్ మెంట్, విద్యుత్తు పలు అంశాలపై సంబంధిత అధికారులతో అరా తీశారు. బయో మెట్రిక్ అటెండెన్స్ వంద శాతం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, సుధీర్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరి , డి ఆర్ ఓ మంగీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎ ఓ పర్వీన బేగం, సెక్షన్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రత బందోబస్తు కొరకే గణేష్ ఆన్‌లైన్ నమోదు విధానం

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు18(ప్రజాజ్యోతి) :** గణేష్ ఉత్సవాల సందర్భంగా ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ కోసం, గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు శాఖ రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి కోరారు. ఈ ఆన్‌లైన్ నమోదు కేవలం భద్రత, బందోబస్తు ఏర్పాట్ల కోసం మాత్రమేనని, దీనికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, ప్రతి మండపం యొక్క సమాచారం అందుబాటులో ఉంటే, అత్యవసర పరిస్థితుల్లో లేదా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతా చర్యలు తీసుకోవడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. మండప నిర్వాహకులు తమ కంప్యూటర్లు లేదా మొబైల్ ఫోన్‌ల ద్వారా https://policeportal. tspolice.gov.in/index.htm అనే లింక్‌ను ఉపయోగించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇది గణేష్ విగ్రహాల ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి కోసం ఒక సరళమైన ప్రక్రియ అని వివరించారు. గణేష్ మండప నిర్వాహకులకు ఎస్పీ సూచించిన ముఖ్య నిబంధనలు

**విద్యుత్ భద్రత :** షార్ట్ సర్క్యూట్‌లు జరగకుండా నివారించడానికి, మండపంలో మంచి నాణ్యత గల వైర్లు విద్యుత్ పరికరాలను మాత్రమే ఉపయోగించాలి. విద్యుత్ సరఫరా జాగ్రత్తగా ఉండేలా చూడాలి. మండపం కమిటీ వివరాలు, బాధ్యత వహించే వారి పేర్లు, ఫోన్ నెంబర్లను మండపం వద్ద సులభంగా కనిపించేలా ప్రదర్శించాలి. అలాగే, స్థానిక పోలీస్ స్టేషన్ పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలి. మండపాల్లో డిజేలను, అధిక శబ్దం చేసే సౌండ్ సిస్టమ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపయోగించరాదు. విగ్రహం ప్రతిష్టించే ప్రదేశంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, నాణ్యమైన, పటిష్టమైన షెడ్ ఏర్పాటు చేయాలి. మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చూసుకోవాలి. ఇది అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరోధించడానికి తోడ్పడుతుంది. భక్తుల సందర్శనను దృష్టిలో ఉంచుకొని, క్యూలైన్లను ఏర్పాటు చేసి, భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలి.

అగ్నిప్రమాదాలను నివారించడానికి మండపం వద్ద ఇసుక బకెట్లు, నీరు లేదా చిన్న అగ్నిమాపక యంత్రాన్ని అందుబాటులో ఉంచుకోవాలి. నిర్వాహకులు తప్పనిసరిగా ఒక పాయింట్ పుస్తకాన్ని నిర్వహించాలి. పోలీసులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారు. మండపం వద్ద ఏదైనా అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి తప్పుడు సమాచారాన్ని, వదంతులను నమ్మవద్దని ఆయన సూచించారు. ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డయల్ 100కు, లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670056కు కాల్ చేసి సమాచారం పొందాలని ఎస్పీ తెలిపారు.

## లక్షలాది ఎంఎస్ఎంఇలు ప్రొఫెషనల్ అకౌంటింగ్ సంస్థల కోసం దేశవ్యాప్తంగా క్లౌడ్-నేటివ్

**– ఎస్ఏఏఎస్ అకౌంటింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు డిజిటల్ సి ఎఫ్ ఓ ప్రకటించింది**



**శేరిలింగంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** చార్టర్డ్ అకౌంటెంట్లు లోతైన డొమైన్ నైపుణ్యం కలిగిన మార్గదర్శక ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ అయిన డిజిటల్ సి ఎఫ్ ఓ, సోమవారం దేశవ్యాప్తంగా దాని వెర్షన్ 1.0 క్లౌడ్–నేటివ్, ఏ %।%–డ్రివెన్ అకౌంటింగ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సాఫ్ట్‌వేర్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఆగస్టు 18, 2025 నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయి, దీని వలన భారతదేశం అంతటా మిలియన్ల మంది ఎంఎస్ఎంఈలు ప్రొఫెషనల్ అకౌంటింగ్ సంస్థలు తెలివైన, కంప్లైంట్ మరియు అత్యంత ఆటోమేటెడ్ ఆర్థిక నిర్వహణ యొక్క కొత్త యుగాన్ని అనుభవించగలుగుతాయి. దీని ప్రారంభం నుండి, డిజిటల్ సిఎఫ్ఓ ప్రముఖ గ్లోబల్ అకౌంటింగ్ సంస్థలతో వైట్–లేబుల్ అమ్మకాలలో,దాని బలమైన ప్లాట్‌ఫామ్‌లో కస్టమ్–బిల్ట్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్‌ల కోసం నియమించబడ్డారు. నవంబర్ 2024లో, కంపెనీ ఎంఎస్ఎంఈ లను లక్ష్యంగా చేసుకుని దాని ఎస్ఏఏఎస్ మోడల్ యొక్క ప్రైవేట్ బీటా లాంచ్‌ను ప్రారంభించింది. బీటా దశలో అధిక స్వీకరణ మరియు సానుకూల అభిప్రాయం వ్యూహాత్మక ఉత్పత్తి మెరుగుదలలకు దారితీసింది, నేటి పూర్తి స్థాయి ప్రారంభానికి మార్గం సుగమం చేసింది. ఈ ప్లాట్‌ఫామ్ మాన్యువల్ అకౌంటింగ్ లోపాలను తొలగిస్తుంది, సంక్లిష్ట మైన సమ్మతి అవసరాలను ఆటోమేట్ చేస్తుంది, కార్యాచరణ చేయగల వ్యాపార అంతర్దృష్టులను అందిస్తుంది. వినియోగదారులు వేగంగా సమాచారంతో కూడిన ఆర్థిక నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేస్తుంది. భారతదేశం అంతటా ఎంఎస్ఎంఈ లు నిపుణుల కోసం అధునాతన ఆర్థిక నిర్వహణ సాధనాలకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించే మా ప్రయాణంలో ఈ ప్రయోగం ఒక నిర్ణయాత్మక క్షణాన్ని సూచిస్తుంది. అని డిజిటల్ సిఎఫ్ఓ వ్యవస్థాపకుడు & సీఈవో చెరుకు శ్రీకాంత్ అన్నారు. వెర్షన్1.0తో, మేము ప్రతి వ్యాపారానికి ఏ %।%,ఆటోమేషన్,లోతైన అకౌంటింగ్ జ్ఞానాన్ని తీసుకువస్తాము, దాని పరిమాణంతో సంబంధం లేకుండా అవి వేగంగా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందడానికి, కంప్లైంట్‌గా ఉండటానికి,పోటీ పడటానికి సహాయపడతాయి.

## సాయి నగర్ కాలనీ ఔట్ లేట్ సమస్యకు శాశ్వత పరిష్కారానికి కృషి - పిఎసి చైర్మన్ గాంధీ




**శేరిలింగంపల్లి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలని చందానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యపై కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...సాయి నగర్ కాలనీ యొక్క ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన కాలనీలో మురుగు సమస్య తీవ్రమైనది అని, ఔట్ లెట్ ను సరి చేసి డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, యుద్ధప్రాతి పదికన పనులు చేపట్టాలని,కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, దీనికి శాశ్వత పరిష్కారంగా ఔట్ లెట్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడలని, డ్రైనేజి మ్యాన్ హోల్‌లను మరమ్మత్తులను చేపట్టి ఇబ్బంది లేకుండా చూడలని, మళ్లి పునరావృతం కాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఎయిర్ టెక్ మిషన్ ద్వారా ప్రతి మ్యాన్ హోల్ లో చెత్త చెదారం లేకుండా పూడిక తీసి,నీటి ప్రవాహం సాఫీగా సాగేల చూడలని,అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ ను మరమ్మత్తులు చెపట్టి అందుబాటులోకి తీసుకోవాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం శ్రీనివాస్ రెడ్డి, డిజిఎం నారాయణ,మేనేజర్లు సునీత,శిరీష వర్క్ ఇన్స్పెక్టర్ కిష్టప్ప నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**షాద్ నగర్ అమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**షాద్ నగర్, అగుస్టు 18(ప్రజాజ్యోతి) :** సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో షాద్ నగర్ గౌడ్ సంఘము, యువజన సంఘము వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అమ్మెల్యే హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన ధీరుడు సర్వాయి పాపన్న గౌడ్ అని గుర్తు చేశారు. బహుజనుల కోసం మొగల్స్ తో పోరాటం చేసిన యోధుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య,అగ్గనూర్ బస్వ%ళి%,చెంది తిరుపతి రెడ్డి,కృష్ణా రెడ్డి, రఘు నాయక్,మహ్మద్ ఇబ్రహీం, శ్రీకాంత్ రెడ్డి,చంద్రశేఖర్, గౌడ్ సంఘము నేతలు కట్ట వెంకటేష్ గౌడ్,వన్నాడా ప్రకాష్ గౌడ్, సుదర్శన్ గౌడ్, బాలరాజ్ గౌడ్, గోవర్ధన్ గౌడ్,శ్రీశైలం గౌడ్, వన్నాడా వెంకటేష్ గౌడ్,కుమారస్వామి గౌడ్,, శ్రీహరి గౌడ్, సందీప్ గౌడ్ శ్రీకాంత్ గౌడ్, అభిలాష్ గౌడ్ ,రమేష్ గౌడ్,మధుసూదన్ గౌడ్,రాజు గౌడ్,పోలేపల్లి సందీప్ గౌడ్,మధుసూదన్ గౌడ్,మాధువలు యాదవ్,జంగారి రవి,ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాయోధుడు సర్వాయి పాపన్న...

**– బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి**



**పరిగి, ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) :** బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పరిగి పట్టణంలోని మాజీ శాసనసభ్యులు మహేష్ రెడ్డి ఇంటి వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిచారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ కరణం అరవింద్ రావు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, శివన్నోళ్ల భాస్కర్, హనుమంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కృష్ణ, మీర్ తాహెర్ అలీ, మీదిగడ్డ శ్రీనివాస్, సేవ్య నాయక్, నాయకులు యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆత్మగౌరవానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**– జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్**




**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు18 (ప్రజాజ్యోతి) :** బహుజనుల ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎన లేని కృషి చేశారని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం ఐ.డి.ఓ.సి సమావేశం హాలు నందు వెనుకబడిన తరగతుల శాఖ అధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుదీర్‌లతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న 1650లో జన్మించారని, తండ్రి మరణించగా తల్లి ఆదేశాలతో గౌడ కులవృత్తిని ఎంచుకొని జీవనం సాగిస్తూ భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డ పై దళిత బహుజన మైనారిటీలతో కలిసి ప్రజరాజ్యాన్ని నిర్మించారని అన్నారు. కుల మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలనే సమసమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో నాటి కాలంలోనే పాపన్న గౌడ్ పోరాటం గొప్ప విషయమని అన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికి అధర్శనీయుడని, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి సర్వాయి పాపన్న గౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమములో డిఆర్ఓ మంగి లాల్, ఆర్, డి.ఓ, వాసుచంద్ర, బిసి వెల్ఫేర్ అధికారి ఉపేందర్, జిల్లా అధికారులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

**– వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు అందుబాటులో ఉండేలా చూడాలి**
**– వైద్యాధికారులకు ఫోన్ ద్వారా సూచనలు చేసిన**
**– తాండూర్ ఎమ్మెల్యే బీఎంర్**



**తాండూర్ ఆగస్టు 18 ప్రజా జ్యోతి :** ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వ్యాధుల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వికారాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డిఎంహెచ్ఓ)లలితా దేవి, తాండూర్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీతలతో ఫోన్లో మాట్లాడిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.. అన్ని గ్రామాలల్లో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండడంతో పాటు కావలసిన మందులను అందించే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాండూర్‌లో డెంగ్యూ వ్యాధి కేసుల తీవ్రత, డెంగ్యూ నివారణకు తీసుకుంటున్న చర్యలపై వైద్యాధికారులను అడిగి తెలుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని సబ్ సెంటర్ లలో సరిపడే మెడిసిన్ అందుబాటులో ఉంచే విధంగా చూడాలన్నారు. అవసరమైన మందులు సమగ్రిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. వైద్యపరమైన ఏ సమస్య వచ్చినా తన దృష్టికి నేరుగా తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు.

## భారీ వర్షాలకు మండల ప్రజలకు అప్రమత్తం ఉండాలి

**– పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఏ కరీం**
**– ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన, నిర్మాణం వేగవంతంగా చేయాలని సూచించిన ఎంపిడిఓ**



**పరిగి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) :** పరిగి మండలంలోని బసిరెడ్డిపల్లి, రాపోలు, సయ్యద్ పల్లి తోపాటు లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీలను సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంఏ కరీం సందర్శించారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, ఇంద్రమ్మ లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం వేగవంతంగా చేయాలని సూచించారు. అదేవిధంగా అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల ప్రజలకు అప్రమత్తం ఉండాలని స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి తెలిపారు. వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉన్నదన్న ప్రజలకు పలు సూచనలు చేశారు. వాగులు చెరువులు ప్రవాహాలు ఉన్న ప్రదేశాలకు చేపల వేటకు వెళ్లకూడదని హెచ్చరించారు. మండలంలో ఉన్న గ్రామాలలో ఎటువంటి వరదలు అధికంగా ప్రవహించిన వెంటనే సమాచారం పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షాలు పడేటప్పుడు ఇంటి వద్దనే ఉండాలని ఆయన ప్రజలకు సూచించారు. కొంత మంది వాహనదారులు మాకు వాగులు దాటే ప్రయత్నం చేస్తున్నారని, అలా చేయడం సరికాదవి, నీటి ప్రవాహం అధికంగా వుంటుంది కావున ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రజలు అలాంటి చర్యలు చేయకూడదు అని చెప్పారు. కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మ కమల పూజ

జగిత్యాల టౌన్, ఆగస్టు 18, ప్రజా జ్యోతి

జగిత్యాల పట్టణంలోని పురానిపేట శ్రీ శివ పంచాయితీ ఆంజనేయస్వామి ఆలయంలో కొలువై ఉన్న లక్ష్మీ నరసింహ స్వామి శివ ఆలయంలో శ్రావణమాసము పురస్కరించుకొని



నాలుగవ ఆఖరి సోమవారం రోజున స్వామివారికి బ్రహ్మ కమలాలతో విశేష పూజని భక్తుల నడుమ నిర్వహించారు దేశంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షాలతో ఉండాలని అలాగే పాడిపంటలు సుభిక్షంగా పండాలని మరియు మనని కంటికి రెప్పలా కాపాడుతున్న మనము ప్రతిరోజు సుఖంగా నిద్రపోతూ మన కొరకు శ్రమిస్తున్న జవాన్లు మరియు జవానుల కుటుంబాలు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు ఆరుట్ల పూర్ణాచంద్రాచార్యులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ భక్తులు పాల్గొని విజయవంతం చేశారు పూజానంతరము విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ వినాయక హాస్పిటల్ నూతన భవనం ప్రారంభం

కొడిమ్యాల,ఆగస్ట్ 18,(ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన



శ్రీ వినాయక హాస్పిటల్ ను పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ గంగాధర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిపుణులైనా వైద్యులచే హాస్పిటల్ ఏర్పాటు చేసిన డాక్టర్ పి.జితేందర్,డాక్టర్ పి.శిరీష లకు అభినందనలు తెలిపారు. ఇక్కడ 24 గంటలు అందుబాటులో ఉండే వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఏయంసి చైర్మన్ కొత్తూరి మహేష్,మల్యాల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు జీవన్ రెడ్డి,నాయకులు నారాయణ గౌడ్,ప్రభాకర్ రెడ్డి,మల్లిఖార్జున్ రెడ్డి,పులి వెంకటేష్,జితేందర్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి :పట్టణ సిఐ కరుణాకర్



జగిత్యాల ఆగస్టు 18, (ప్రజా జ్యోతి)

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐ పి స్ ఆదేశాల మేరకు డిఎస్పీ రఘు చందర్ సూచనల మేరకు మంగళవారం రోజున జరిగే జగిత్యాల పట్టణంలో గణేశ మండప నిర్వాహకుల తో తొమ్మిది రోజులపాటు జరిగే విధి నిర్వహణలపై వారికి పట్టణ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కొరకై మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో జరిగే సమావేశంలో మండల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని వారు కోరారు. గణేష్ నవరాత్రు ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్, ఆగష్టు 18,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో శ్రీ సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలో పాల్గొని పూల మాల వేసి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్, గౌడ సంఘం సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కరతాళ ధ్వనులతో భజన

చొప్పదండి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):

శ్రావణమాసం సందర్భంగా చొప్పదండి మర్లవాడ అభయ వీరాంజనేయ స్వామి ఆలయంలో కరతాళ ధ్వనులతో భజన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ పిలుపుమేరకు జ్ఞాన సరస్వతి, హనుమాన్ భజన మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య, జ్ఞాన సరస్వతి బృందం ప్రధాన సభ్యురాలు దండే రమాదేవిరవీందర్, అమరగొండ తిరుపతి, లక్ష్మి, కచ్చు రమేష్, స్వామి, లావణ్య, పాత రమేష్, రమాదేవి, మంద విజయ, పెంచికల రమాదేవి, పెద్ధి శారద, గుర్రం జననీ దేవి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.



# అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి

**భారీ వర్షాల నేపథ్యంలో**

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..**

**ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగకుండా ప్రత్యేక దృష్టి సారించండి.**

**కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు.**

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల,ఆగస్టు 18, (ప్రజాజ్యోతి)

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించినం దున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా చేస్తూ నిత్యం ఫీల్డ్ లోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శనివారం పలు ప్రాంతాల్లో వరద ప్రభావిత పరిస్థితులను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులకు కీలక సూచనలు జారీ



చేశారు. కలెక్టర్ జగిత్యాల మండలం రూరల్ గ్రామం అనంతారంలో లెవెల్ వంతెన, రాయపట్నం వంతెన, ధర్మపురి గోదావరి పరివాహక ప్రాంతం, నేరెళ్లలో లో లెవన్ వంతెన, అలాగే సారంగాపూర్ మండలం రెచపల్లి ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక సూచనలు చేశారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో మనుషులకు గాని పశువులకు గానీ ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ మేరకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెడ్ క్వార్టర్ ప్రాంతాలను వదిలిపెట్టి వెళ్లకూడదని, అప్రమత్తంగా లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటే గుర్తించి వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. రోడ్లపై విరిగిన చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్ లో ఉండాలని కలెక్టర్ సూచించారు. జగిత్యాల కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ప్రమాదకర పరిస్థితి తలెత్తితే టోల్ ఫ్రీ నెంబర్ 966623438 కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూమ్ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ తమ కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, నీటిమట్టం పెరుగుతున్న వాగులు%-%వంతెనలు, చెరువులు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని నిన్నటి అర్ధరాత్రి నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నందున చుట్టుపక్కల ప్రాంతాల వారు, గ్రామాల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు, రైతులు పశువుల కాపరులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూసు కోవాలనీ, గోదావరి నదిలో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా చూడాలని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ ప్రవాహాలు వరదలు వస్తున్నందున ధర్మపురికి వచ్చే భక్తులు జాగ్రత్తగా స్నానాలు చేసి రావాలనీ, నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నందున భక్తులు గోదావరిలోకి దిగి స్నానాలు చేయవద్దని సూచించారు. వర్షాలకు ఇండ్లు కూలితే అందులో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెంటనే తరలించేందుకు తగిన ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు రైతులకు మత్స్యకారులకు ఎక్కడా ఎలాంటి అపాయము, ఇబ్బందులు ఎదురు కాకుండా అధికారులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ ధర్మపురి మండల తహసిల్దార్ శ్రీనివాస్, ధర్మపురి సిఐ ఎస్ఐ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# "కొడితే గోల్కొండనే కొట్టాలి"

## సాహస సూర్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా

గొల్లపల్లి, ఆగస్టు 18, 2025

గొల్లపల్లి మండల కేంద్రంలో తొలి బహుజన వీరుడు, తెలంగాణా శివాజీగా కీర్తించబడిన వీరుడని గుర్తుచేశారు. "ఊరు కొడితేనేమి ఫలం, పల్లె కొడితేనేమి ఫలం, కొడితే గోల్కొండనే కొట్టాలి" అంటూ గర్జించి



సాహస సూర్యుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గొల్లపల్లి గౌడ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, వివిధ కుల సంఘ నాయకులు, పెద్దలు విశేషంగా పాల్గొన్నారు. మొదట పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మాట్లాడిన సంఘ నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు నేలపై చెరగని చరిత్ర సృష్టించిన మహాయోధుడు అని, మొఘలుల అక్రమాలకు, అణచివేత పాలనకు లొంగని గోల్కొండ కోటను గెలిచిన పాపన్న గౌడ్ బహుజన సమానత్వం కోసం పోరాడిన మహావీరుడు అని అన్నారు. తెలుగు నేలపై బహుజనులకూ రాజ్యాధికారాన్ని సాధించాలనే సంకల్పంతో గోల్కొండపై జెండాను ఎగరేసిన పాపన్న గౌడ్ ఆశయాలు నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని, ఆయన పోరాటం యుగయుగాలకూ స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు.

ఈ వేడుకలో గౌడ సంఘం అధ్యక్షుడు గుండ గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మునిగాల రాయాలింగ్ గౌడ్, మాజీ అధ్యక్షుడు గుండ సాయిలు గౌడ్, పల్లె యాదగిరి గౌడ్, చెరుకు మల్లేష్ గౌడ్, గుండ శ్రీను గౌడ్, కచ్చు కొమురయ్య, తాడూరి సత్యనారాయణ, నర్సపురం రవీందర్, మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్, గురిజాల బుచ్చిరెడ్డి, కనుకుట్ల రాం రెడ్డి, నల్ల సతీష్ రెడ్డి, కట్ట మహేష్, చౌటపెల్లి తిరుపతి, కోమల్ల జలందర్, గుండ ప్రభాకర్ గౌడ్, గడ్డం నరేష్ గౌడ్, మునిగాల నరేష్ గౌడ్, గుండ గంగాధర్ గౌడ్ గుండ వెంకటేష్ గౌడ్, గుండ ప్రశాంత్ గౌడ్, గర్వందుల గంగాధర్ గౌడ్, కారబుజ మహేష్ గౌడ్, కొండ మహేష్ గౌడ్, గుండ అనిల్ గౌడ్, గుండ రాయమల్లు గౌడ్, గుండ తిరుపతి గౌడ్తో పాటు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. సభ చివర్లో గొల్లపల్లి గౌడ సంఘం సభ్యులు ఏకగ్రీవంగా గొల్లపల్లి బస్ స్టాండ్ సెంటరులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనే తీర్మానం చేశారు. ఈ ప్రతిపాదనను హాజరైన ప్రతి ఒక్కరూ సమర్థిస్తూ చప్పట్లతో ఆమోదం తెలిపారు. పాపన్న గౌడ్ ఆశయాలను తరతరాలకు చేర్చేందుకు, ఆయన వీరత్వాన్ని ప్రజల హృదయాలలో నిలపడానికి ఈ విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని నిర్ణయించారు. వీర వంశానికి వెలుగునిచ్చిన మహా వీరుడు పాపన్న గౌడ్ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన స్ఫూర్తిని తరతరాలకు చేర్చాలని నిర్ణయించుకున్నారు.

# వర్షాలకు కూలిన రెండు ఇండ్లు తప్పిన ప్రమాదం

- ఇండ్లు కోల్పోయిన కుటుంబాలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరు చేయాలి
- న్యాయవాది ఫసిఉద్దీన్, సామాజిక కార్యకర్త సులేమాన్ లు డిమాండ్

కోరుట్ల ఆగస్ట్ 18 ప్రజాజ్యోతి ప్రతినిధి:

కోరుట్ల పట్టణంలోని బెండపల్లి 30వ వార్డు లో గత కొద్దిరోజుల



నుండి కురుస్తున్న భారీ వర్షాలు వలన రెండు ఇండ్లు కూలిపోయాయి .ఇంటి యజమానులు అప్రమత్తంగా ఉండడం వలన వారికి ప్రమాదం తప్పింది, పట్టణంలోని బెండపల్లి పెద్ద పైప్ ఏరియా ప్రాంతానికి చెందిన ఎండి అమిరుద్దీన్ బీద కుటుంబానికి దివ్యాంగుడు మరియు ఎండి లతీఫ్ ఆటోడ్రైవర్ వారి ఇల్లు కురుస్తున్న భారీ వర్షాలు వలన తెల్లవారుజామున 4 గంటల సమయంలో కూలిపోయాయి అని న్యాయవాది మహమ్మద్ ఫసి ఉద్దీన్, సామాజిక కార్యకర్త సులేమాన్ లు తెలిపారు. వెంటనే వారు స్పందిస్తూ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి వారి చేత విద్యుత్ సరఫరా నిలిపివేసి. ఇల్లు కూలిపోవడం జరిగినప్పుడు ఇంట్లో కుటుంబ సభ్యులు, పిల్లలు పెద్దలు అందరూ ఇంట్లోనే ఉన్నారని వెంటనే అప్రమత్తం అవ్వడంతో ప్రాణాపాయం తప్పిందని ఇంటి యజమానులు తెలియజేశారు. ఇట్టి విషయాన్ని రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కోరుట్ల, తాసిల్దార్,మున్సిపల్ కమిషనర్ కోరుట్ల కు ఇట్టి విషయాన్ని తెలియజేస్తూ ప్రమాద స్థలానికి పరిశీలించాలని బాధితులను ఆదుకోవాలని వారికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వ పరంగా సహకారం అందించాలని న్యాయవాది మహమ్మద్ ఫసియుద్దీన్, సామాజిక కార్యకర్త సులేమాన్ లు డిమాండ్ చేశారు.

## ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

**ప్రజలు శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రులు జరుపుకోవాలి: ఎస్ఐ ఉపేంద్ర చారి**

**భద్రత,బందోబస్తు కొరకే గణేష్ ఆన్లైన్ నమోదు విధానం.**

తంగళ్ళపల్లి ఆగస్టు 18: (ప్రజా జ్యోతి):

తంగళ్ళపల్లి మండలంలో గణేష్ మండపం నిర్వహణకు మండపాల నిర్వహకులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https:// policeportal. tspolice.gov.in నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపం నిర్వహణ,మండపంనకు సంబంధించిన సమాచారం కొరకు మాత్రమని, ఈసమాచారం ద్వారా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత మరియు బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులువుగా ఉంటుందనీ తంగళ్ళపల్లి ఎస్ ఐ ఉపేంద్ర చారి అన్నారు .పోలీస్ శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని,ఆతరువాతనే వినాయక మండాపాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులు పాటించవలసిన నియమనిబంధనలు. గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే, ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. నిర్దేశించిన సమయనికి నిమార్జనం పూర్తి చేయాలనీ,గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసే



స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలనీ, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్ల ను మండపంలో ఏర్పాటు చేయాలనీ కోరారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలనీ, మండపాల్లో శోభాయాత్ర సందర్భంగా ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదన్నారు. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలనీ,గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలనీ కోరారు. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలనీ కోరారు. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారన్నారు, మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు వ్యక్తులు కనిపించినట్లుయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలనీ కోరారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు అని ఎవ్వరికైన ఎలాంటి సందేహాలు ఉన్న సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించలని సూచించారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చొప్పదండి, ఆగస్టు 18(ప్రజా జ్యోతి):

గౌడ జాతి ముద్దు బిడ్డ బహుజన నాయకుడు బానిసత్వానికి వ్యతిరేకంగా మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదురించి గోల్కొండ సింహాసనాన్ని అధిష్టించిన తొలితెలంగాణ విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు చొప్పదండిలో



ఘనంగా నిర్వహించారు. పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పెరుమాండ్ల గంగయ్య గౌడ్ ఆద్వర్యం లో పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వారి చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు బోడిగే నందిగౌడ్, బొడిగే హన్మంతు,ముద్దం తిరుపతి, బందరపు అజయ్,గుర్రం రమేష్ ,మునిగల చందు,భైరగోని కిట్టు, మునిగల సుధాకర్,పెరుమండ్ల రవీందర్,పెరుమండ్ల వెంకట్రాములు,కందుల స్కైలాబ్,బోడిగే తిరుపతి,పొన్నం రాములు, పెరుమండ్ల తిరుపతి,తల్లపెల్లి శ్రీనివాస్, బొడిగె తిరుపతి,పొన్నం పర్శయ్య బొడిగే రాజు,గౌడ యువజన నాయకులు బోడిగే శ్రీనివాస్,బత్తిని ప్రశాంత్,పుదరి మధు, జాగిరి సాగర్,బోడిగే వెంకటేష్, బొడిగే అనిల్, బోడిగే మహేష్, నాయకులు కులస్తులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 18 ,ప్రజాజ్యోతి:

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం గొల్లపల్లి గ్రామా శివారు లోని వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రావానాకు పాల్పడుతున్న మూడు ట్రాక్టర్లను, ఇసుక తరలిస్తున్న వ్యక్తులను పట్టుకున్నట్లు తెలిపారు, పట్టుబడిన వారిలో గొల్లపల్లికి చెందిన దాసరి సంపత్(40), జగదేవిపేటకు చెందిన పల్లపు కనుకయ్య (28),ఏ-3. దాసరి సంపత్(40) ఉన్నారు,వీరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ



నిఘా ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికైనా వారు తమ పద్ధతులు మార్చుకోవాలని ఆయన సూచించారు. లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు,

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

కోనరావుపేట: ఆగస్టు. 18(ప్రజా జ్యోతి)

సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఆయన స్ఫూర్తిదాయక జీవితాన్ని స్మరించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పల్లి అంజయ్య గౌడ్ పల్లి బుచ్చి రాములు గౌడ్ పల్లి రవి రఘు లక్ష్మయ్య శ్రీనివాస్ బద్రి శ్రీనివాస్ వెంకన్న వంగాల భూమేష్ జగదీష్ బాలయ్య ప్రశాంత్ శ్రీనివాస్ రమేష్ నరేందర్ కచ్చకాయల మహేష్ అలువాల నాగరాజు గడప రాములు కనక సిద్ధిరాములు అలువల దేవయ్య ఉప్పుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

సత్తుపల్లి ఆగస్టు18(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి పి.వి.ఎన్ సింగరేణి కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో బ్రహ్మశ్రీ రవికుమార్ పండితుల ఆధ్వర్యంలో



కాళ్లకూరి విరాట్ ఆచార్య బ్రహ్మత్వంలో ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవోపేతంగా , శాస్త్రముక్తంగా నిర్వహించారు. అంత్యంత సుందరంగా నిర్మించిన ఆలయంలో వేద మంత్రోశ్చరణలతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు,సింగరేణి అధికారులు,ప్రజా ప్రతినిధులు,యూనియన్ ప్రతినిధులు పాల్గొని పోచమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, వేదమంత్రాలతో కాలనీలో ఆడపడుచులు,సోదర, సోదరీమణులు అందరితో కుంకుమార్చన నిర్వహించారు. పోచమ్మ తల్లి,అమ్మవారి విగ్రహ దాత వస్త్రాదుల రామచందర్,కనక తార దంపతులు పోచమ్మ తల్లి అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. కాలనీలో కుటుంబ సభ్యుల, బంధుమిత్రులతో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు,సత్తుపల్లి ప్రజా ప్రతినిధులు,యూనియన్ ప్రతినిధులు,ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి

### జాతీయ నులిపురుగుల నిర్మూలన మాప్-అప్ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

అన్నపురెడ్డిపల్లి,ఆగస్టు 18, ప్రజా జ్యోతి:

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డాక్టర్ తేజ సందర్శించారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన మాప్-అప్




కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను పరిశీలించి, గతంలో వివిధ కారణాల వల్ల మాత్రలు వాడని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ తేజ మాట్లాడుతూ, ఈ జాతీయ స్థాయి కార్యక్రమం పిల్లలలో నులిపురుగుల వ్యాప్తిని తగ్గించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ప్రధాన లక్ష్యం అని తెలిపారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, పోషకాహార లోపం, రక్తహీనత, పాఠశాల హాజరు తగ్గిపోవడం వంటి సమస్యలకు దారితీస్తాయని, ఇది వారి శారీరక మరియు మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను సమర్థవంతంగా నివారిస్తాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ తన్మయి, పీహెచ్ఎన్ ఎస్తేరు రాణి, హెల్త్ ఎడ్యుకేషన్ జయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు, ఆరోగ్య కార్యకర్త ప్రేమలత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

చర్ల, ఆగష్టు 18:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో సోమవారం జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ స్పందన సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంని సందర్శించి రోజు వారీ ఓ.పి రిజిస్టర్ లో జ్వరాలకు సంబంధించి నమోదు ఎలా ఉంది



అని రికార్డ్స్ చూడడం జరిగింది. ల్యాబ్ లో రికార్డు లను తనిఖీ చేసి ల్యాబ్ టెక్నీషియన్ కు ప్రస్తుత సీజన్ కు అనుగుణంగా వేరు వేరు రిజిస్టర్ లు నమోదు చెయ్యాలి అని సూచించారు. టి హబ్ కి ప్రతి జ్వరం కేస్ కి సంభందించిన రక్త నమూనాలు తప్పకుండా పంపాలని అన్నారు . ఐ ఎల్ ఆర్ కు సంబందించిన రికార్డ్స్ ని పరిశీలించడం జరిగింది ఈ సందర్భగా లేబర్ వార్డ్ లో కాన్పు అయిన తల్లులకు వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ డి డి కి ఉన్న ప్రతి గర్భిణీ స్త్రీని ముందుగానే కాన్పు కోసం పి హెచ్ సి కి రమ్మని చెప్పగలరు అని అన్నారు . వర్షా కాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కాబట్టి రాపిడ్ ఫీవర్ సర్వే తప్పకుండా చేయాలనీ చెప్పడం జరిగింది.ఆర్ ఏం పీ లతో మీటింగ్ పెట్టి చిరు వ్యాధులకు మాత్రమే చికిత్స చెయ్యాలి అని జ్వర పీడుతుల రికార్డ్ తప్పకుండా పెట్టుకోవాలని ఏదైనా ప్రమాదకర లక్షణాలు ఉన్న కేస్ వస్తే తప్పకుండా పి హెచ్ సి పంపాలి అని ఆర్ ఏం పీ లకు చెప్పగలరు అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారిని డాక్టర్ స్పందన , పి హెచ్ సి డాక్టర్స్ డాక్టర్ దివ్య నయన డాక్టర్ నగేష్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను



ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని,దీనిని డిఆర్ఓ,కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37,జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28,సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26,ఎన్.పి.డి.సి.ఎల్ 22,జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం.ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.మన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు.వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు.ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ,వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు.నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ ఎన్.యూ.జే.డి.ఎస్.ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల



సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,కలెక్టరేట్ ఏ.ఓ.కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా నని,సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్



అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని,సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని,అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం,స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు.సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం,తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత,వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు.సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు,స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు.కుల వివక్ష లేకుండా,సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ



అధికారిణి జి.జ్యోతి,డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్,బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు బొమ్మా రాజేశ్వర రావు,జి శంకర్ రావు,ఎన్.స్వరూప, ఎం.లింగయ్య, ఎన్.సురేష్,ఎ.కృష్ణ,డి. ఉపేందర్,జి.వెంకన్న,జి.ఎస్.వాసు,వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్ రావు, ఎం. మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్,పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, , బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుని అభినందించిన జడ్జి మండా వెంకటేశ్వరరావు

భద్రాచలం టౌన్, ఆగష్టు 18(ప్రజాజ్యోతి)

కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు జరిగిన జాతీయ స్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా చరిత్రలో సరికొత్త అధ్యయనాన్ని సృష్టించడమే కాకుండా 4 బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీస్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావు ను భద్రాచలం స్థానికులైన కూకట్ పల్లి జడ్జి మండా వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 73



సంవత్సరాల వయసులో హార్ట్ బైపాస్ సర్జరీని సైతం లెక్కచేయకుండా ఆరు నెలల అనతి కాలంలోనే జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా చాటి కేరళ రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలను తెచ్చారని ఈ సందర్భంగా తెలిపారు.పట్టుదల ఉంటే సాధించలేనిది ఏమీ లేదని గుర్తు చేశారు. డివి శంకర్రావుకు శిక్షణ ఇచ్చిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి వి రామిరెడ్డి ని, ఇంటెన్సివ్ ట్రైనర్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ ని, ప్రత్యక్షంగా పరోక్షంగా ఆయన వెంటే ఉండి నిత్యం నడిపించే మహంతి వెంకటకృష్ణాజీని, గుగులోతు శోభనాయక్ ని కూడా అభినందించడం జరిగింది. ఇంటర్నేషనల్ పోటీల్లో కూడా రాణించి ఇండియాకు మంచి కీర్తి ప్రతిష్టలను తీసుకురావాలని సూచించారు.తను కూడా ఇంతకుముందు భద్రాచలం లో జీవీ రామిరెడ్డి దగ్గర పవరలిఫ్టింగ్ లో ట్రైనింగ్ తీసుకున్న రోజులు గుర్తుచేసుకుని, డీవీ శంకర్రావు గారి స్ఫూర్తితో 100 కేజీ ల డెడ్ లిఫ్ట్ ని ఏత్తడం అనేది వారికి క్రీడల యందు వున్నా ఆసక్తి శ్రద్ధను కనబరుస్తున్నాయని పవర్ లిఫ్టింగ్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి తెలిపారు.

## సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

స్థానిక ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్



విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా,బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి.నెంబర్,క్యాటగిరి ఎల్.టి,హెచ్.టి వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు.ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్,జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు.విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్,అటవీ శాఖ కార్యాలయాలు,దేవాదాయ శాఖ పరిధిలో,పంచాయతీ రాజ్,కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## డెలివరీ కి దగ్గరగా ఉన్న గర్భిణీలను ముందుగా మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నాం

### – పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని

పినపాక,ఆగష్టు 18(ప్రజాజ్యోతి):

భారీ వర్షాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా నమోదు అవుతున్న నేపథ్యంలో గర్భిణీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు దుర్గాభవాని సూచించారు. సోమవారం ఆమె పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ డెలివరీ కి దగ్గరలో ఉన్న గర్భిణీలను మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నామని తెలిపారు. ఆశా కార్యకర్తలు డెలివరీ కి దగ్గరగా ఉన్న గర్భిణీలు పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వస్తే వాగులు వంకలు పొంగిపొరులే అవకాశముండడంతో ఎటువంటి ప్రమాదం ఉండదన్నారు. కావున గర్భిణీల కుటుంబ సభ్యులు సైతం సహకరించాలని కోరారు.



## నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్ చంద్రబోస్

### – మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 18 (ప్రజా జ్యోతి): బ్రిటిష్ సామ్రాజ్యం నుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడానికి స్వేచ్ఛ కోసం పోరాడటానికి, దేశంలోని యువతకు నాణ్యమైన జీవితాన్ని అందించడానికి ప్రజలను చైతన్య పరిచిన స్ఫూర్తి ప్రదాత



సుభాష్ చంద్రబోస్ అని మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాలించిన మహానాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్‌కు ప్రాణం పోసి, 'తుమ్మే ముఝే ఖూన్ దో, మై తుమ్‌హే ఆజాదీ దూంగా' అంటూ యుద్ధానికి పిలుపునిచ్చిన యోధుడనీ కొనియాడారు. భారతదేశ స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటం నేటి యువతకు ఆదర్శనీయమని ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి భారతీయుల్లో పోరాట స్ఫూర్తిని నింపిన ఆ మహనీయుడని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పర్యవేక్షకులు అడ్వకేట్ బుచ్చన్న, ఎమ్మెల్యే పి ఏ బి.శ్రీనివాస్ గౌడ్, పి ఆర్ ఓ గోపాల్, వెంకటేశ్వర్ రెడ్డి, టిఎంఆర్ యువ నాయకులు అమ్మపల్లి బాలు, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ అంబటి రమేష్, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది నందిపేట తిరుపతయ్య, ప్రసాద్, రాజేష్, ఫయాజ్ పాల్గొన్నారు.

## జనగామ జిల్లా కు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలి

నర్సంపేట/ప్రజాజ్యోతి
భరతమాత ముద్దుబిడ్డ, తెలంగాణా తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్



హాలులో శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 375 వ జయంతి వేడుక సోమవారం జరిగింది. బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి పుష్పలత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ డా. సత్య శారద, జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాంరెడ్డి, కందాల శంకర్ గౌడ్ లు గౌడ సంఘాల అధ్యక్షులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రానికి చెందిన తొలి చక్రవర్తి జన్మస్థలమైన జనగామ జిల్లాకు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ప్రకటించిన విధంగా పాపన్న గౌడ్ పేరు నామకరణం చేయాలన్నారు. ఎలాంటి టెక్నాలజీ అవకాశాలు లేని 400 సంవత్సరాల క్రితమే గోల్కొండ కోటకు రాజయి 7 నెలలు పరిపాలన చేశాడని పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీకి సమకాలీకుడైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్పోర్తిగా తీసుకొని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చటాలని రమేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల నాయకులు గట్టు రమేష్ గౌడ్, డా. బైరి లక్ష్మి నారాయణ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, రామగోనిసుధాకర్ గౌడ్,పోశాల పద్మ గౌడ్, మోకుదెబ్బ రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, వరంగల్, హన్మకొండ జిల్లాల అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొమ్మగాని శ్యామ్ కుమార్ గౌడ్, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడ ప్రవీణ్ గౌడ్, వేముల రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణి'కి 152 విన్నపాలు

మొదటిపేజీ తరువాయి..

44, సికింద్రాబాద్ జోన్ 18 , శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ 8, చార్మినార్ జోన్ లలో 7 , ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు. ??జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సి ఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ కమిషనర్ లు వేణుగోపాల్ సత్యనారాయణ, పంకజ,మంగతాయారు, సుభద్ర, అదనపు సిసిపిలు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ , రంజిత్ , డిప్యూటీ- సిఈఓ లు సంపద ,పనస రెడ్డి, పి వి రావు, ఈ ఈ లు పి వి రవీందర్ రాజేశ్వర్ రావు మమత, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్ లు మోహన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇదో చెత్త సర్కార్

మొదటిపేజీ తరువాయి..

'ఇదొక 'చెత్త' సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు- దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఘనంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**యువకుల స్వచ్ఛంద రక్తదాన శిబిరం**

**జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసిన ఝాన్సీ రెడ్డి**

**వందలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు**

**జన్మదినంసందర్భంగా లయన్స్ క్లబ్ వారి అన్నదానం**

**బిల్లా శివాని రెడ్డి స్మార కార్థం**

**మంచి నీటి క్యాన్లను పంపిణీ చేసిన ఝాన్సీ రెడ్డి**

రాయపర్తి,ఆగస్టు18,ప్రజాజ్యోతి: వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలో మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి 563 పక్కన గల రాయపర్తి టీజీఎస్ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలో ( సెంటర్లో ) బస్టాండ్ వద్ద మండల పార్టీ నాయకులతో కలిసి ఝాన్సీ రెడ్డి జన్మదిన వేడుకలకు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం రక్తదాన



రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వరదన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రక్తదానం మహాదానం. మనం చేసే రక్త దానం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదు అన్నారు. జన్మదిన వేడుకలలో ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరపడం సమాజానికి ఆదర్శం.ప్రజాసేవా తపన అందరికీ స్ఫూర్తిదాయకం" అని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు వందలాదిగా తరలివచ్చినారు. వైద్యులు, సిబ్బంది రక్తదాన శిబిరాన్ని సమర్ధవంతంగా నిర్వహించారు..

తరువాత మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరి జన్మదిన కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలియజేసి ఝాన్సి రాజేందర్ రెడ్డి ని సత్కరించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇంతమంది ప్రజలు ,కార్యకర్తలు యువకుల అభిమానాన్ని చూర గోనడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ అపూర్వ అభిమానం తనను మరింత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయడానికి ఉపయోగించుకుంటాను అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తాను అని తెలిపారు.. జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన



సేవా కార్యక్రమం, భారీగా జరిగిన కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం, రక్తదానం, బిల్లా శివాని స్మారకార్థం బిల్లా సుధీర్ రెడ్డి దంపతులు మంచినీటి క్యాన్లు పంపిణీ చేశారు.వేడుకలతో రాయపర్తి మండల కేంద్రం మారు మోగిపోయింది. మండలం కార్యకర్తలు యువకులు, ప్రజలతో బస్టాండ్ ప్రాంతం మారు మోగి పోయింది . ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అమ్యా నాయక్, టిపిసిసి మాజికార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,పాలకుర్తి దేవాలయం చైర్మన్ కృష్ణమాచారి, ఏఎంసి చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు నంగునూరు అశోక్ ,మాచర్ల ప్రభాకర్, యాదగిరి, మచ్చ నిలయ, మహాముదు, కళ్యాణ్, అప్రోజు, రమేష్, మండలము లోని వివిధ గ్రామాలకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

**భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం**

**లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం**

**బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం**

**పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు.ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యగా,వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది.గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి.మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం.సోమవారం అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు.జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా.కాబట్టి,కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను



అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉ ంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు.ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు,వీఐపీల ప్రోటోకాల్,ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.
అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (%బూ+ం%) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు.ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు.రోడ్ల మరమ్మత్తులు,బురద తొలగింపు,పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.హెలిప్యాడ్,లైటింగ్ తాగునీరు,పార్కింగ్, ప్రజా సౌకర్యాలు,డయాస్ ఏర్పాటు,మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు.ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు.అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మొవ్వ విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకత, వేగవంతమైన అనుమతులకు "సింగిల్ విండో సొల్యూషన్"గా ప్రెస్ సేవా పోర్టల్: పీఆర్‌జీఐ యోగేష్ బవేజా

### ప్రచురణకర్తల సమస్యలపై పీఐబి హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్తలాప్' వర్క్‌షాప్ నిర్వహణ

హైదరాబాద్, ఆగస్టు 18, 2025: సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని పత్రికా సమాచార కార్యాలయం (పీఐబి), హైదరాబాద్ ఆధ్వర్యంలో సీజీఓ టవర్స్, కవాడిగూడ, హైదరాబాద్‌లో ప్రచురణకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై 'వార్తలాప్' పేరుతో ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (పీఆర్‌జీఐ) శ్రీ యోగేష్ బవేజా మాట్లాడుతూ, ప్రెస్ సేవా పోర్టల్‌ను సింగిల్ విండో సొల్యూషన్‌గా ప్రవేశపెట్టినట్టు తెలిపారు.
ఈ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, పారదర్శకత పెరుగుతుందని, అనుమతులు వేగవంతం అవుతాయని, ప్రచురణకర్తలకు మరింత సౌలభ్యం లభిస్తుందని వివరించారు. శ్రీమతి శృతి పాటిల్, పీఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్



మాట్లాడుతూ, తెలంగాణలో తొలిసారి ఇలాంటి ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించామని, ఇది ప్రచురణకర్తలకు తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. పీఆర్‌జీఐ సహకారంతో, త్వరలో ప్రచురణకర్తల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్టు ఆమె వెల్లడించారు. శ్రీ అశుతోష్ మోహ్లే, డిప్యూటీ ప్రెస్ రిజిస్ట్రార్ కొత్త చట్టంపై ప్రజెంటేషన్ ద్వారా ప్రచురణకర్తలకు అవగాహన కల్పించారు. 2024 మార్చి నుంచి రిజిస్ట్రేషన్ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో జరుగుతోందని, 60 రోజుల్లోగా స్పందన రాకపోతే దరఖాస్తులు డీమ్డ్ అప్రూవ్ గా పరిగణించబడతాయని ఆయన తెలిపారు. ప్రచురణకర్తలు ఏజెంట్ల సహాయం తీసుకోకుండా నేరుగా పీఆర్‌జీఐ పోర్టల్ వాడాలని ఆయన సూచించారు. శ్రీ గౌరవ్ శర్మ, ఎన్ఐసీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రెస్ సేవా పోర్టల్ గురించి లైవ్ డెమో ద్వారా వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు ఈ వర్క్ షాప్ లో చురుకుగా పాల్గొని, తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.
ఈ కార్యక్రమంలో పీఐబి అధికారులు డాక్టర్ మానస్ కృష్ణ కాంత్, డిప్యూటీ డైరెక్టర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ ఆఫీసర్లు శ్రీమతి గాయత్రి, శ్రీ శివచరణ్ రెడ్డి, అలాగే ఐఅండ్‌పీఆర్ అధికారులు, రెండు రాష్ట్రాల నుండి వచ్చిన ప్రచురణకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967